# వందేళ్ళలో ఇలాంటి వరద బీభత్సం జరగలేదు

- వరదలకు రూ.730 కోట్ల మేర నష్టం
- మున్నేరులో 40 అడుగుల వరద రావడం ఇదే తొలిసారి
- విలేకర్ల సమావేశంలో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

**(తాతా శ్రీనివాసరావు, నవభూమి బ్యూరో, ఖమ్మం)** వందేళ్ళలో అలాంటి నష్టం జరగలేదని, వరదలకు రూ 730 కోట్ల మేర నష్టం జరిగిందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఖమ్మం నగర కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,,మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య,మేయర్ పునుకొల్లు నీరజలతో




కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 31న వచ్చిన అకాల వర్షం రావడం బాధాకరం అని తెలిపారు. గత వందేళ్ళలో జరగని భీభత్సాన్ని ఖమ్మం ఎదుర్కోవాల్సి వచ్చిందని ఆయన అన్నారు. మొదటి రోజు ఏలాంటి చర్యలు చేపట్టలేకపోయామని,తర్వాత రోజు నుండి రెస్క్యూ చేసుకుంటూనే, పునరావాస కేంద్రాల్లో పర్యటన చేశామని అన్నారు. శానిటేషన్ విషయంలో జిల్లా అధికారులు, కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ చొరవ మరువలేనిదనిఅన్నారు. ఇండ్లు శుభ్రం చేసుకోవడానికి ఫైర్ ఇంజిన్లు ఉపయోగించి పూర్తి చేశామన్నారు. త్రాగు నీరు, విద్యుత్ పునరుద్ధరణ చేయడంలో జిల్లా యంత్రాంగం బాగా పనిచేసింది అని తెలిపారు. అత్యవసరం గా స్పందించి పనిచేసిన ఆయా శాఖల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. వాటర్ ట్యాంకర్లు, జేసిబి లను, ట్రాక్టర్లను ఉపయోగించి ఇతర శాఖల అధికారులు ఎంతో కృషి చేశారని ఆయన తెలిపారు. మూడు రోజుల్లోనే సాధారణ పరిస్థితికి తీసుకొచ్చామని తెలిపారు. రిలీఫ్ క్యాంపులలో నేటి వరకు వంట చేసుకోవడానికి కావాల్సిన సామాగ్రిని అందుబాటులో ఉంచామన్నారు. ఒక్కో కిట్ కు 3 వేల చొప్పున హైసియా కంపెనీ నిత్యావసర వస్తువులు పంపించారు అని తెలిపారు. టెస్కో బట్టలను పంపిణీ చేయగా,ఒక్కో కుటుంబానికి రూ 16,500 లు జమ చేస్తున్నాం అని తెలిపారు. కలెక్టర్ ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందేలా

బదలాయింపు చేయనున్నారని అన్నారు. ఇప్పూపటి వరకు ప్రభుత్వం నుండి 25 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈరోజు అన్ని శాఖల అంచనాల మేరకు రూ 730 కోట్ల నష్టం వాటిల్లినట్లు తెలిసింది అని తెలిపారు. కూసుమంచి,సింగరేణి, ఎర్రుపాలెం జిల్లా వ్యాప్తంగా మృతి చెందిన 6 గురికి రూ .5 లక్షలు అందజేశారు అని తెలిపారు. కోళ్ళఫారాల్లో బాగా నష్టం జరిగింది అని వివరించారు. 15 వేలకు పైగా ఇండ్లు ధ్వంసం అయ్యాయి అని,తాత్కాలికంగా ఆర్ అండ్ బి రూ 6కోట్లతో రిపేయిర్ చేస్తున్నాం అని తెలిపారు. బుధవారం సెంట్రల్ టీం వస్తోంది అని,ఈ నష్టం కు సంబంధించి కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రూ 434 కోట్లు శాశ్వత పరిష్కారాన్ని అవసరం అని తెలిపారు. స్కూల్స్, హాస్పిటల్స్ ను పునరుద్ధరణ చేశాము అని తెలిపారు. వరి పంటకు 35 వేల ఎకరాల్లో నష్టం జరిగింది అని చెప్పారు. రూ 63 కోట్లు అవసరమని అంచనా వేశారని చెప్పారు. ఎకరానికి 10 వేలు ఇవ్వనున్నాం అని

తెలిపారు. ఎక్కువగా మిరప, కూరగాయల పంటలకు నష్టం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రూ 730 కోట్లు నష్టం వాటిల్లినట్లు కేంద్రానికి తెలియజేయనున్నాం అని, కేంధ్రం నుండి వచ్చే టీం జిల్లాలో ఒకరోజు ఉంటారని తెలిపారు. జిల్లా కలెక్టర్ కేంద్ర్ధ పరిశీలనా బృందానికి

నష్టం విలువ వివరించాలని పేర్కొన్నట్లుగా తెలిపారు. ఇది జాతీయ విపత్తు కాబట్టి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ లో జరిగిన నష్టానికి పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో జరిగిన వరద ఉత్పాతం గురించి 16 ఫైనాన్స్ కమిషన్ ఎదుట సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని తెలిపారు. జరిగిన నష్టాన్ని వారికి కూడా తెలియజేసామన్నారు. మున్నేరు చరిత్రలో 40 అడుగుల మేర వరద రావడం ఎన్నడూ లేదన్నారు. 10 రోజులు కష్టపడి సాధారణ స్థితికి తెచ్చినందుకు అధికారులకు అభినందనలు తెలియజేశారు. సహాయ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఆయన ధన్సవాదాలు తెలిపారు.



నవభూమి

జిల్లా అనుబంధం

11 సెప్టెంబర్,2024 బుధవారం పేజీలు:12

www.epaper.navabhoomi.in


భారీ వర్షాలు, వరదల దృష్ట్యా ప్రజారోగ్యంపై

# ప్రభుత్వం పటిష్ట చర్యలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఖమ్మం,నవభూమి బ్యూరో, సెప్టెంబర్ 10:** భారీ వర్షాలు, వరదల దృష్ట్యా ప్రజారోగ్యం విషయమై ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. జిల్లాలో ఏఎన్సి నమోదులు వంద శాతం చేపడుతూ, వారిని వైద్య, ఆరోగ్య శాఖచే నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నట్లు ఆయన అన్నారు. జిల్లాలో వచ్చే 15 రోజుల్లో డెలివరీ అంచనా తేదీ వున్న గర్భిణీలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. వైద్యాధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది గర్భిణులతో ప్రతిరోజూ టచ్ లో ఉండి, వారి ఆరోగ్య విషయమై సలహాలు సూచనలు చేస్తూ, సాధారణ ప్రసవానికి చేపట్టాల్సిన చర్యలపై వారికి అవగాహన కల్పించి, చైతన్యం తెచ్చుట జరుగుచున్నట్లు ఆయన అన్నారు. జిల్లాలో వచ్చే 15 రోజుల్లో 444 మంది గర్భిణుల డెలివరీ అంచనాలున్నట్లు గుర్తించి, వారిపట్ల ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రస్తుత వరదల సందర్భంలో ఈ గర్భిణీల్లో 7 మంది డెలివరీలు జరిగాయన్నారు. ఇట్టి వారిని వైద్య, ఆరోగ్య సిబ్బంది 108, 104 వాహనాల్లో ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించి ప్రసవాలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. అంచనా డెలివరీ తేదీ ఉన్న గర్భిణీలు సమయానుసారంగా వైద్యాధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది సలహాలు, సూచనలు పాటించాలని ఆయన అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 896 వైద్య బృందాలతో 2,96,642 కుటుంబాలను సందర్శించి, 10,45,774 మంది ఆరోగ్య సర్వే చేశామన్నారు. ఇందులో 9,299 మందికి జ్వరం, 379 మందికి





డయేరియా ఉన్నవారికి చికిత్స అందించామన్నారు. 65,832 మందికి మందులు అందించినట్లు, 510 మందికి మెరుగైన చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేసినట్లు ఆయన తెలిపారు. భారీ వర్షాలు, వరదల దృష్ట్యా ప్రత్యేక వైద్య శిబిరాలు, ప్రభావిత ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తూ, నిరంతరం అందుబాటులో ఉంటూ, మెరుగైన సేవలు అందిస్తున్న వైద్యాధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.





# 'నా ఖమ్మం కోసం-నేను' కు అపూర్వ స్పందన



**ఖమ్మం, నవభూమి బ్యూరో, సెప్టెంబర్10:** మున్నేరు వరద భాధితుల సహాయార్థం జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు నా ఖమ్మం కోసం - నేను.. సేవా కార్యక్రమంలో భాగంగా జిల్లా తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రటరీ కేతినేని హరీష్ తన కుమార్తె కేతినేని అపూర్వ పుట్టినరోజు సందర్భంగా కలెక్టరేట్ నందు 10,116 రూపాయల చెక్కును విరాళంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు అందజేశారు.

# రేపు సిపిఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా

**ఖమ్మం, నవభూమి సెప్టెంబర్ 10:** భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 12న గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ నేడొక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన కుటుంబాలకు పరిహారం పెంపుదల చేయాలని, ఎకరాకు రూ. 50 వేల పరిహారాన్ని అందించాలని కేంద్ర ప్రభుత్వం వరదలు, భారీ వర్షాల నష్టాన్ని జాతీయ విపత్తుగా గుర్తించి ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేస్తూ ధర్నా జరుగుతుందన్నారు. తక్షణ సాయంగా కేంద్ర ప్రభుత్వం ఆరువేల కోట్ల సాయం అందించాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం



**గుండాల సెప్టెంబర్ 10 నవభూమి:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చిట్యాల ఐలమ్మ పోరాటం ఓ మైలురాయి అని ఐలమ్మ స్ఫూర్తితోనే ఉద్యమం ఉధృతమై తెలంగాణ విముక్తి అయిందని పలువురు అభిప్రాయపడ్డారు. మంగళవారం చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి సభ గుండాల సెంటర్లో గడ్డం లాలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర కార్యదర్శి గోపాగాని శంకర్రావు, ఇల్లందుల నరసింహులు, నరసింహారావు, ఎస్కే ఆజాద్, బొమ్మెర రాంబాబు, తదితరులు పాల్గొని ప్రసంగించారు వారు మాట్లాడుతూ వెట్టి చాకిరి విముక్తి కోసం దేశ్ ముకులు దొరల ఆగడాలను వ్యతిరేకించి ఆంధ్ర మహాసభలో చేరి ఉత్పత్తి వర్గాలను ఒకటి చేసి దొర రామచంద్ర రెడ్డికి వ్యతిరేకంగా పోరాటం చేసి విజయం సాధించడమే కాకుండా ఇతర సంస్థానాలన్నీ ఇంటి చేయడంలో ఆమె పోరాటం ఓ మైలురాయని అన్నారు. 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచింది ఆ పోరాటమని ఆమె స్ఫూర్తి పోరాటం మరువలేనిదని, నిరుపేద కుటుంబంలో జన్మించి అనేక అసమానతలు ఎదుర్కొన్న వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. నేటి పాలకులు అలాంటి వీరవనిత వర్ధంతిని అధికారికంగా నిర్వహించకపోవడం బాధాకరమన్నారు. వెంటనే పునరాలోచన చేసి ఐలమ్మ వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం శ్రీను, కోడూరి జగన్, టీ నాగరాజు, గడ్డం సత్యం, గడ్డం నరేష్, గడ్డం భద్రయ్య, పిల్లి కృష్ణ, గడ్డం రమేష్, గడ్డం పాపయ్య తదితరులు పాల్గొన్నారు

# ఎంపీటీఓ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి

- విప్లవ ధ్రువతార ఐలమ్మ
- తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత
- ఎంపీఓ లక్ష్మయ్య




**ములకలపల్లి సెప్టెంబర్ 10 నవభూమి:** ములకలపల్లి మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఎంపిఓ లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ ఓ లక్ష్మయ్య మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత అని సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో 1895 సెప్టెంబరు 26 న ఓరుగంటి మల్లమ్మ సాయిలుకు నాలుగవ సంతానంగా చాకలి ఐలమ్మ జన్మించింది.వీరిది వెనుకబడిన కుటుంబం. చాకలి కులవృత్తే వారికి జీవనాధారం.పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో ఐలమ్మ బాల్య వివాహం జరిగింది.వీరికి ఐదుగురు కుమారులు ఒక కుమార్తె.1940–44 మధ్య కాలంలో విస్నూర్ లో దేశ్ముఖ్,రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టింది అని అగ్రకులాల స్త్రీలు, దొరసానులు తమను కూడా దొరా అని ఉత్పత్తికులాల బీసీ కులాల చేత పిలుపించుకొనే సంస్కృతికి చరమగీతం పాడినవారిలో ఐలమ్మ ముందంజలో ఉన్నారు.దొరా అని పిలువకపోతే ఉన్నతకులాలతో పాటు వారి అనుంగు ఉంపుడుకత్తెలలో కూడా ఉన్న రాక్షస ప్రవృత్తి అనేక పీడన రూపాలలో బయటకు వచ్చేది. వెనుకబడిన కులాల మీద ఆ పీడన రూపాలు విరుచుకుపడేవి. తమను దొరా అని పిలువని ఉత్పత్తి కులాల స్త్రీల మీద తమ భర్తలను ఉసిగొల్పి,దగ్గరుండి అఘాయిత్యం చేయించేవారు. ఈ భూమి నాది పండించిన పంటనాది,తీసుకెళ్లడానికి దొరెవ్వడు,నా ప్రాణం పోయాకే ఈ పంట,భూమి మీరు దక్కించుకోగలరు అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రెట్నతాంగ విప్లవాగ్ని చాకలి అయిలమ్మ. ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10,1985 న అనారోగ్యంతో తుది శ్వాస విడిచింది అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# పోరాట స్ఫూర్తి నింపిన ఐలమ్మ

- సిపిఐ ఆధ్వర్యంలో ఘన నివాళి



**ఖమ్మం, నవభూమి సెప్టెంబర్ 10:** సాయుధ తెలంగాణ పోరాటంలో కీలక భూమిక పోషించిన చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తిని నింపిందని సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. ఐలమ్మ తిరుగుబాటు తరువాత సాయుధ పోరాటానికి ఒక కొత్త ఊపు వచ్చిందని సామాన్యులు సైతం సాయుధ పోరాటం వైపు ఆకర్శితులైయ్యారన్నారు. చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా పాత కలెక్టరేట్కు ఎదురుగా ఉన్న ఆమె విగ్రహానికి సి.పి.ఐ జాతీయ సమితిసభ్యులు తదితరులు మంగళవారం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఐలమ్మ వెనుకబడిన తరగతుల జాతికి చెందిన మహిళా అని అక్కడ భూస్వామ్య పెత్తందార్లు ఆమెను వెట్టి చేయాలని ఒత్తిడి తెచ్చారని దానికి ఆమె అంగీకరించక సంఘాన్ని ఆశ్రయించిందన్నారు. విస్నూర్దేశ్ ముఖ్ రామచంద్రారెడ్డి నేతృత్వంలో ఐలమ్మసాగుభూములను విచ్చిన్నం చేయడమేగాక పండిన పంటను సైతం జమిందార్ అనుచరులు దోచుకెళ్లేందుకు ప్రయత్నించారన్నారు. ఈ క్రమంలో ఐలమ్మ ఎదురు నిలిచి భూస్వామ గుండాలను తరిమి కొట్టిందన్నారు. అప్పటికే పాలకుర్తిప్రాంతంలో ఆంధ్రమహాసభ కమ్యూనిస్టుపార్టీ పోరాటాలు ఆరుట్ల రామచంద్రారెడ్డి నాయకత్వంలో పోరాటాలు సాగుతున్న క్రమంలో ఐలమ్మకు మద్దతుగా నిలిచిన ఆరుట్లతోపాటు, ఐలమ్మ కొడుకులను సైతం జైల్ పాలు చేశారన్నారు. ఐలమ్మ తిరుగుబాటు యావత్తు తెలంగాణకు స్ఫూర్తి నిచ్చిందన్నారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ప్రజా పోరాటాలు చేపట్టాలని పోటు ప్రసాద్ పిలుపునిచ్చారు. ప్రజలను విస్మరించి పాలకులు పాలన సాగిస్తున్నారని దేశవ్యాపితంగా ఆర్థిక అంతరాలు పెరిగి పోతున్నాయని ప్రసాద్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బహుముఖ పోరాటాలు చేపటడమే ఐలమ్మకు మనమిచ్చేనివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, జిల్లా కార్యవర్గసభ్యులు శింగునర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, సి. హెచ్.సీతామహాలక్ష్మి, తోట రామాంజనేయులు, మేకల శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు యానాలి సాంబశివరెడ్డి, పైడిపల్లి ఏసు, గాదె లక్ష్మినారాయణ, నూనె శశిధర్, పి.మోహన్ రావు, తాటి నిర్మల, ఎ.ఐ.ఎస్.ఎఫ్, ఎ.ఐ.వై.ఎఫ్ జిల్లా కార్యదర్శులు ఇటికాల రామకృష్ణ, నానబాల రామకృష్ణ, నాయకులు పోటు పూర్ణ, మేకల రవి, జ్వాల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# విలేఖరి ముసుగులో పెద్ద ఎత్తున రేషన్ బియ్యం దందా

- నిందితుడుపై కేసు నమోదు



**బోనకల్, నవభూమి, సెప్టెంబర్ 10:** విలేకరి ముసుగులో రేషన్ బియ్యం దందా నిర్వహిస్తున్న వ్యక్తిపై స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారం కేసు నమోదు అయింది. గత కొన్నేళ్లుగా విలేకరి ముసుగులో పెద్ద ఎత్తున రేషన్ బియ్యం దందా కొనసాగిస్తున్నాడని స్థానికుల విశ్వాసనీయ సమాచారంతో టాస్క్ ఫోర్స్ అధికారులు దాడి చేయగా ఎనిమిది క్వింటాల రేషన్ బియ్యం పట్టుబడినట్లు మండల ఎస్సై కడగండ్ల మధుబాబు మధిర సివిల్ సప్లై నాయబ్ తహసిల్దార్ అక్కిరాజు రామచంద్రరావు తెలిపారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన షేక్ పెంట్ సాహెబ్ తాను విలేకరినంటూ గత కొన్ని సంవత్సరాలుగా గోవిందాపురం తో పాటు చుట్టూ పక్కల గ్రామాలలో ప్రజలనుంచి అతి తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నాడు. కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని ఆంధ్ర ప్రాంతానికి తరలిస్తున్నాడు. ఈ క్రమంలో ప్రజల నుంచి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్న విషయాన్ని స్థానికులు టాస్క్ ఫోర్స్ అధికారులకి విశ్వసనీయ సమాచారం అందించారు. దీంతో టాస్క్ ఫోర్స్ అధికారులు రెండు రోజుల క్రితం షేక్ పెంట్ సాహెబ్ కు చెందిన స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 8 క్వింటాల రేషన్ బియ్యాన్ని అధికారులు పట్టుకున్నారు. పట్టుకొన్న రేషన్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ అధికారులు మధిర సివిల్ సప్లై అధికారులకు సమాచారం ఇచ్చి స్థానిక పోలీసులకు భద్రత కోసం అప్పగించారు. మధిర సివిల్ సప్లై నాయబ్ తహసిల్దార్ అక్కిరాజ్ రామచంద్రరావు పట్టుబడ్డ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని పంచనామా నిర్వహించి మధిర తరలించారు. షేక్ పెంట్ సాహెబ్ పై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు షేక్ పెంట్ సాహెబ్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# ఉద్యమకారుడు ముద్దంగుల శ్రీను మృతి పట్ల సంతాపం తెలిపిన కొత్వాల



**పాల్వంచ సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** తెలంగాణా ఉద్యమకారుడు ముద్దంగుల శ్రీనివాస్ ఆకస్మిక మృతి పట్ల డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు సంతాపం తెలిపారు. మంగళవారం స్థానిక నవభారత్ రాజీవ్ నగర్ లోని ఆయన స్వగృహంలో భౌతికకాయానికి కొత్వాల పూల మాల వేసి నివాళులర్పించారు. ముద్దంగుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తెలంగాణా ఉద్యమంలో ఆయన నిర్వహించిన చురుకైన పాత్రను కొత్వాల కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాలోత్ కోటి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వర్తక సంఘం వినాయకుని మండపంలో ఆంజనేయ స్వామికి 3116 అప్పలతో మాలాలంకరణ

### హనుమాన్ చాలీసా పారాయణం





**పాల్వంచ సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** పట్టణ పరిధి లోని వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విఘ్నేశ్వరుని నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా నాలుగవ రోజైన మంగళవారం వర్తక సంఘం కన్వీనర్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్, ఉత్సవ కమిటీ మహిళా అధ్యక్షురాలు పెండ్యాల రోజులక్ష్మి ఆధ్వర్యంలో సుమారు 200 మంది మహిళా భక్తులతో 3,116 అప్పలతో ఆంజనేయ స్వామి కి మాలాలంకరణ, నైవేద్య ప్రసాదంతో వేద పండితులు నాని శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అదే విదంగా 11సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. 1008 తమల పాకులతో సహస్త్ర అర్చన నిర్వహించారు. ఈ పూజలకు కావలసిన ఏర్పాట్లన్ని ఉత్సవ కమిటీ సెక్రటరీలు బచ్చు శ్రీనివాస్, గూడెపు శ్రీనివాస్, వాచ్మెన్ రాజు పర్యవేక్షించారు. పూజకి వచ్చిన మహిళలందరి పేర్లు స్వామివారి దగ్గర పెట్టి, పూజ చేసిన ఒక పట్టు వస్త్రాన్ని డ్రా తీసి, ఆ డ్రాలో వచ్చిన మహిళా భక్తురాలికి అందించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ చాంబర్ ఆఫ్ కామర్స్ కన్వీనర్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్, ఉత్సవ కమిటీ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ పెండ్యాల రోజాలక్ష్మి, మౌనిక, బచ్చు శ్రీనివాస్, గూడెపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతా రెడ్డి మృతి బాధాకరం

**జడ్చర్ల-నవభూమి ప్రతినిధి :** జడ్చర్ల మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు డా సి. లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతా రెడ్డి అకాల మృతి తనను తీవ్రత దిగ్భ్రాంతికి గురి చేసిందని జడ్చర్ల నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడు అభిమన్యు రెడ్డి విచారం వ్యక్తం చేశారు. లక్ష్మారెడ్డి అడుగుజాడల్లో నిలిచి రాజకీయంగా వెన్నుదనగా ఉన్న శ్వేత లక్ష్మారెడ్డి లేరన్న వార్తను తాను జీర్ణించుకోలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ, సానుభూతిని వ్యక్తం చేస్తున్నానని, ఆమే పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# విఘ్నాలు తొలగించే దైవం విఘ్నేశ్వరుడు

- రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల
- పాత పాల్వంచ అన్నదానంలో పాల్గొన్న కొత్వాల





**పాల్వంచ సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** ఎలాంటి అవాంతరాలు లేకుండా, తలపెట్టే ప్రతి శుభకార్యాల్లో విఘ్నాలు కలగకుండా చూసే దైవం విగ్నేశ్వరుడని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా నాల్గవ రోజు మంగళవారం పాత పాల్వంచలో స్నేహ యూత్ ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మంది భక్తులకు అన్నదానం చేసారు. అన్నదానం కార్యక్రమాన్ని కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పూజా కార్యక్రమాల్లో మొదటగా పూజించేది, ఆదిదేవుడైన వినాయకుడినే నని అన్నారు. ప్రతి ఒక్కరికి వినాయకుడే ఆరాధ్యయుడని అన్నారు. అన్నదానం ఎంతో పవిత్రమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్వాల సత్యనారాయణ, ఉత్సవాల నిర్వాహకులు పట్నంశెట్టి వినయ్, పసుపులేటి సంతోష్, యాట కోదండరామయ్య, మద్దోజు రవితేజ, సాయిరి పవన్, యాట నర్సింహా, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పైడిపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# 12న పాల్వంచలో పిడియస్ఎస్ జిల్లా జనరల్ కౌన్సిల్




**టేకులపల్లి సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి :** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడియస్యు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ కౌన్సిల్ ని సెప్టెంబరు 12వ తేదీన పాల్వంచ పట్టణంలో నిర్వహించబోతున్నట్లు ఈ కౌన్సిల్ కు విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని పిడియస్యు జిల్లా కోశాధికారి జె గణేష్ కోరారు. టేకులపల్లి మండల పిడియస్యు ముఖ్యుల సమావేశంలో గణేష్ మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం శాస్త్రీయ విద్య సాధనకై, సమసమాజ స్థాపన లక్ష్యంగా పోరాడుతూ విద్యారంగంలో కనీస మౌలిక సదుపాయాలపై, సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమాలను నిర్వహిస్తుందని, ఉద్యమ క్రమంలో నిర్బంధాలను, నిషేధాజ్ఞలను కూడా చవిచూసిందని, ఏనాడు వెనకడుగు వేయకుండా విద్యార్థుల పక్షాన నిలబడుతూ రాజీలేని ఉద్యమాలను నిర్వహించిందని అన్నారు. నేడు పెరిగిపోతున్న సామ్రాజ్యవాద విష సంస్కృతి, ప్రైవేటీకరణ, కార్పొరేటికరణ వలన విద్య కూడా ఒక వ్యాపార సరుకుగా మారిందని, విద్యావ్యవస్థలో పాలకులు తమ అవసరాలకు అనుగుణంగా అనేక మార్పులను చేశారని, అశాస్త్రీయ భావజాలాలతో నిండిన విద్యావ్యవస్థ విద్యార్థులను బానిసలుగా తయారు చేస్తుందని, ప్రభుత్వ విద్యారంగాన్ని నీరు కారుస్తూ ప్రైవేటు, కార్పొరేట్ విద్యా వ్యవస్థకు పెద్ద పీఠం వేస్తూ ప్రభుత్వ విద్యాసంస్థలను సమస్యలకు నిలయాలుగా మారుస్తున్నారని, ఇలాంటి తరుణంలోని జరుగుతున్న ఈ కౌన్సిల్ లో అనేక అంశాలను చర్చించి, సంస్థ భవిష్యత్ కార్యాచరణకై నిర్వహిస్తున్న కౌన్సిల్ కి అన్ని వర్గాల ప్రజలు సహాయ సహకారాలు అందించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వర్షిణి, శ్రీజ, అనూష, రాజేశ్వరి, ప్రియాంక, మేఘన, భరత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సింగభూపాలెం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం



**కొత్తగూడెం సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంతరావు ఆధ్వర్యంలో సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన సింగభూపాలెం ప్రాజెక్టు సందర్శన కార్యక్రమానికి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. మంగళవారం ప్రాజెక్టును సందర్శించి అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సింగభూపాలెం ప్రాజెక్టు ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించినప్పటికీ చెక్కు చెదరకుండా ఉందని అన్నారు. ఆనాడు నిర్మించిన ఇంజనీరింగ్ కళ, నైపుణ్యంకు నిదర్శనం అని కొనియాడారు. గతంలో సింగభూపాలెం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందించారని కానీ వచ్చిన నిధులతో చేసిన పనుల్లో అనేక అక్రమాలు, అవకతవకలు జరిగి అభివృద్ధి జరగలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సింగభూపాలెం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా మార్చేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నామని, అధికారులతో సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయించి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, ఎంపీ రఘు రాంరెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి, సహకారంతో తెలంగాణ పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణరావు లకు పూర్తి నివేదికను సమర్పించి ప్రత్యేక నిధులను మంజూరు చేసే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భద్రం, కిసాన్ కాంగ్రెస్ నాయకులు మడిపల్లి శ్రీనివాస్, పైడా ప్రసాద్, నాగార్జున, జిల్లా కాంగ్రెస్ నాయకులు లింగం పిచ్చిరెడ్డి, భాగం.మోహన్ రావు, రాచబంటి బాబు, ఎట్టి బాష్కర్, పెద్దమళ్ళ రాములు, గరిక సాంబయ్య, బైరు సాంబయ్య గరిక జయరాజు, నర్రా అజయ్, గురిజాల సీతయ్య, భద్రూ, అమ్ము, చిమట నాగేశ్వరావు, నాగయ్య, శ్రీను, జిల్లా యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కె అబిద్, సెక్రటరీ కోటేష్ నాయక్, జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండి కరీమ్ పాషా, యువజన కాంగ్రెస్ నాయకులు నాగరాజు, ప్రసాద్, సూరయ్య, కోటి, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళ స్వప్న బలవంతపు మరణం

### కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### మాల జన సమితి పినపాక నియోజకవర్గ అధ్యక్షులు చెట్టి సురేష్ డిమాండ్



**అశ్వాపురం సెప్టెంబర్ 10 నవభూమి:** పినపాక మండలంలో నివాసముంటున్న కోడి రెక్కల స్వప్న అనే దళిత మహిళను అదే గ్రామానికి చెందిన కరకగూడెం విలేకరిగా పనిచేస్తున్న ప్రవీణ్ గౌడ్ అనే వ్యక్తి ప్రతినిత్యం ఫోన్లు చేస్తూ వేధించేవాడు. అంతేకాకుండా నేను విలేకరిని అంటూ మానసికంగా శారీరకంగా నానా రకాలుగా ఆమె ఇబ్బంది పెడుతూ ఆమెను బెదిరింపులకు గురి చేస్తూ మనోవేదనకు గురి చేశాడు. అంతేకాకుండా ఎవరూ లేని సమయంలో ఆమె ఇంటికి వెళ్లి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ అవమానం భరించలేక స్వప్న అనే దళిత యువతి ఆత్మహత్యాయత్నం చేసుకుని మరణించింది. ఇలాంటి దుర్మార్గమైన విలేకరిపై కచ్చితంగా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని మాల జన సమితి నుంచి డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో దళిత సంఘాల అందరిని ఏకం చేసి దశలవారు ఉద్యమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల జన సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గంగారంలో మహాపోషణ సదస్సు



**టేకులపల్లి సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిథి:** పోషణ మహా కార్యక్రమాల సందర్భంగా గంగారం సెక్టార్ సంపత్ నగర్ గిరిజన ఆశ్రమ హైస్కూలులో సిడిపిఓ కేఎం తారా పోషకాహార విలువలు, తీసుకోవలసిన ఆహారం గురించి ,ఆహారపు అలవాట్లు గురించి, అలాగే పరిసరాల పరిశుభ్రత గురించి, వ్యక్తిగత పరిశుభ్రత గురించి, అవగాహన కలిగించారు. డిసిపియు యూనిట్ నుంచి రాజు, సూపర్వైజర్ సారిక పిల్లలకు సంబంధించిన హక్కులు, చట్టాల గురించి వివరించడం జరిగింది. అలాగే పోషకాహారంపై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ తార, సూపర్వైజర్ లక్ష్మి, రాజు, సారిక అలాగే స్కూల్ హెచ్ఎం, ఉపాధ్యాయులు ,అంగన్వాడీ టీచర్లు పి సుజాత, ఏం సౌందర్య, వి శాంత పాల్గొన్నారు.

# వీరవనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శం

### ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**అశ్వారావుపేట రూరల్ సెప్టెంబర్ 10 నవభూమి:** తెలంగాణ ఉద్యమం కారిణి వీరవనిత తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత చిట్యాల ఐలమ్మ (చాకలి ఐలమ్మ ) వర్ధంతి సందర్భంగా గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పూలమాల వేసి ఘననివాళి అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో 5 మండలాల ప్రజలు పలు సమస్యలు ఎమ్మెల్యే కి విన్నవించారు. ప్రతిఒక్కరి సమస్యపట్ల సానుకూలంగా స్పందించి సాధ్యమైన ప్రతి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు.



# ఘనంగా చిట్యాల ఐలమ్మ వర్ధంతి వేడుకలు





**అశ్వాపురం సెప్టెంబర్ 10 నవభూమి:** అశ్వాపురం మండలం మొండికుంట గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపిటిసి కమటం నరేష్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రజక సంఘం నాయకులు చెన్నూరి అంతయ్య పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమటం నరేష్ మాట్లాడుతూ నిజాం సర్కారు అండతో రెచ్చిపోయిన భూస్వాముల, దొరల దేశ్ ముఖ్ ల, రాజకర్ల, పటేల్, పట్వారీల పెత్తనాన్ని, దౌర్జన్యాలను, అరాచకాలను ఎదిరించి.. కాల్మొక్త బాంచన్ దొర అన్న చెతులే బందూకూలు చెతా బట్టి భూస్వాముల, దొరల, దేశ్ ముఖ్ ల రాజకర్ల, పటేల్ పట్వారీల గుండెల్లో రైలు పరుగెత్తించి, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి, తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి.. మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన దీరవనిత, వీరనారి, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ తెలంగాణ చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నెల్లిపాక సొసైటీ ఛైర్మన్ తుక్కనీ మధుసూదన్ రెడ్డి, పాములు, కొప్పుల శ్రీనివాసరెడ్డి, సోమ రాజేష్ రెడ్డి, అవనిగంటి సుగుణమ్మ, సమ్మయ్య, సైదులు, పొడకంటి సురేష్, తోట నర్సయ్య, నూతలపాటి, చిటికెన రమేష్, నాగేశ్వరావు, చెన్నూరి సంపత్, మరోజు కృష్ణమాచారి, కోసూరి రాములు, రెడ్డిరాజుల సైదులు, ముప్పు మహేష్, సాయి, నవీన్ తదితరులు పాల్గొన్నారు

# గణేష్ నిమజ్జన ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

■ సిఐ జి అశోక్ రెడ్డి







**అశ్వాపురం సెప్టెంబర్ 10 నవభూమి:** అశ్వాపురం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో నిర్మించిన గణపతి మండపాల కమిటీ నాయకులను మంగళవారం అశ్వాపురం జి అశోక్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన అశ్వాపురం మండలం అన్ని పండుగలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందుకు కలసికట్టుగా మండల ప్రజలు కొనసాగిస్తున్న తీరు అద్భుతమని సిఐ అశోక్ రెడ్డి కొనియాడారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకుల సమక్షంలో సిఐ అశోక్ రెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు తమ సూచనలు, అభిప్రాయాలు తెలియజేశారు. పండుగలను సామరస్యంగా నిర్వహించుకుందామని, పోలీసులకు అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అశ్వాపురం సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్క గణేష్ మండలి వద్ద రాత్రిపూట కచ్చితంగా ఇద్దరు కమిటీ సభ్యులుఉండే విధంగా చూసుకోవాలని తెలియజేశారు. శోభాయాత్ర సమయంలో ఎక్కువగా శబ్దం వచ్చే డీజే లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. గోదావరి నది ఉధృతంగా ప్రవహించడంతో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పోలీసులకు ఎల్లవేళలా సహకరించాలని కోరారు. పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని ఎటువంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చునని, ఫోన్ చేసిన ఐదు నిమిషాల లోపు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఎస్ఐ తిరుపతిరావు, వివిధ ఉత్సవ కమిటీ సభ్యులు దోసపాటి పిచ్చేశ్వర రావు, అనంతనేని సురేష్, పాద్య కేశవరావు, నక్కన బోయిన పాపారావు, నూకల లింగయ్య, కొర్లకుంట శ్రీనివాస్, మల్లెల నరేష్, వాంకుడోత్ శ్రీనివాస్, వివిధ గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, పాల్గొన్నారు.

# నష్టపోయిన పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

■ త్వరలోనే నివేదికను పూర్తి చేసి అందజేస్తాం





**ఖమ్మం రూరల్, నవభూమి, సెప్టెంబర్ 10:** భారీ వర్షాల కారణంగా మండల వ్యాప్తంగా నష్టపోయిన పంటలను వ్యవసాయ అధికారులు మంగళవారం పరిశీలించారు. జిల్లా వ్యవసాయ అధికారి డి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, సహాయ వ్యవసాయ సంచాలకులు బి సరిత, మండల వ్యవసాయ అధికారి జే ఉమా నగేష్, పాలేరు ఉద్యానవన అధికారి అపర్ణ మండలంలోని తీర్థాల, గొల్లగూడెం, గూడూరు పాడు, తనగంపాడు, కస్నా తండా, వాల్య తండా గ్రామాలలో పర్యటించి వరదలతో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. అలాగే పంటలు నష్టపోయిన రైతులతో మాట్లాడి ఇప్పటివరకు పెట్టిన పెట్టుబడి వివరాలతో పాటు ఇసుక మేటలు, భూమి కోతకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంట నష్ట వివరాలను త్వరితగతిన పూర్తి చేసి నివేదిక అందజేస్తామని వ్యవసాయ అధికారులు తెలిపారు

## భట్టి విక్రమార్క సేవలు మరువలేనివి



**చింతకాని, నవభూమి, సెప్టెంబర్ 10:** డిప్యూటీ సీఎం రాష్ట్ర ఆర్థిక విద్యుత్ శాఖ మాత్యులు భట్టి విక్రమార్క సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని నాగేశ్వరరావు కొనియాడారు. మంగళవారం మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో లబ్ధిదారుడు చింతాల రాజేష్ కు 21 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధుల బారిన పడిన ఎంతోమంది పేదలను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నగదును మంజూరు చేస్తున్న బట్టి విక్రమార్క పేదల పక్షాన అండగా నిరుస్తున్నారని పేర్కొన్నారు. పేదల కష్టాలు తెరిచిన మహోన్నతమైన వ్యక్తి మల్లు భట్టి విక్రమార్కని అన్నారు. గ్రామంలో ఎంతోమందికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక చేయూతనిచ్చిన బట్టి విక్రమార్కకు రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆనం ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగం రాంబాబు, చింతాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర రజక జేఏసీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి



**అశ్వాపురం సెప్టెంబర్ 10 నవభూమి:** తెలంగాణ రాష్ట్ర రజక జేఏసీ ఆధ్వర్యంలో అశ్వాపురం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రజక జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షుడు పోగుల లక్ష్మీనారాయణ, జిల్లా యువజన అధ్యక్షుడు ఐతంరాజుల ఉపేందర్, మండల కమిటీ సభ్యులు గోకినపల్లి సత్యం, కురట్ల సత్యం, మంచినీళ్ళ లక్ష్మయ్య, పసుపునుటి కోటేశ్వరరావు, కుమ్మరి కుంటల శ్రీను, గోకినపల్లి వెంకన్న, నిమ్మల సత్యం, ఐతరాజు రాజు, పావురాల ప్రవీణ్, పావురాల ప్రసాద్, దుబ్బాకుల కవిత తదితర రజకులు పాల్గొన్నారు

## ఖమ్మం వరద భాదితులకు నిత్యావసరాలు



**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 10 :** మండల పరిధిలోని నారాయణపురం గ్రామం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు 150 కుటుంబాలకు సరిపోయే విధంగా నిత్యవసర వస్తువులు, దుప్పట్లు,బట్టలు మన ఖమ్మం పిలుపుతో భాగంగా మంగళవారం ఆటో ద్వారా ఖమ్మం పంపించారు వరద భాదితులకు సహాయం చేస్తున్న నారాయణపురం గ్రామ ప్రజలను, కాంగ్రెస్ నాయకులను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అభినందించారు.కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కిష్టారం ఎస్సీ బీసీ కాలనీ ప్రజలకు న్యాయం చేయండి

- పాత ఇళ్లు తొలగించి కొత్తవి నిర్మించాలి
- లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళన
- సింగరేణికి రెండు నెలల సమయం
- అల్టిమేట్ జారీ చేసిన ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 10 :**సింగరేణి బాంబు బ్లాస్టింగ్ లతో కూలేందుకు సిద్ధంగా ఉన్న కిష్టారం ఎస్సీ, బీసీ కాలనీలోని 350 ఇళ్లను తొలగించి కొత్త ఇల్లు నిర్మించాలని రెండు నెలల కాలంలో కార్యాచరణ ప్రారంభం కాకపోతే అధికార పార్టీలో ఉన్నప్పటికీ ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతానని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ సింగరేణి అధికారులకు అల్టిమేటం జారీ చేశారు.తక్షణమే ఇంటి నిర్మాణ అంచనాలు రూపొందించాలన్నారు. తనకు ప్రజలు కావాలన్నారు. వారికోసం ఎటువంటి త్యాగానికైనా సిద్ధమన్నారు. మంగళవారం మండల పరిధిలోని కృష్టారం గ్రామంలో ఎస్సీ, బీసీ కాలనీల్లో వర్షాల కారణంగా కురుస్తున్న ఇళ్లను, కూలిపోయిన ఇళ్లను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ తో కలిసి పరిశీలించారు. అనంతరం జిల్లా పరిషత్ హై స్కూల్ ఏర్పాటుచేసిన పునరావస కేంద్రంలో సింగరేణి జిఎం శాలెం రాజు, కల్లూరు ఆర్డీవో రాజేంద్ర గౌడ్, పట్టణ సిఐ తెల్లబోయిన కిరణ్, తహసిల్దార్ యోగేశ్వరరావు ఇతర అధికారులతో కలిసిసమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రాగమయి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన వెంటనే సింగరేణి బ్లాస్టింగ్ వలన కిష్టారం గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీలో ఉన్న 350 ఇళ్ల సమస్యలను సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చానన్నారు. అనేకసార్లు సింగరేణి సీఎండి ని కలిసానన్నారు. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క్క, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల దృష్టికి సమస్యను తీసుకొచ్చానన్నారు. సింగరేణి యాజమాన్యం దాటవేత ధోరణి ప్రదర్శిస్తోందన్నారు. 18 సంవత్సరాలుగా ఈ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ గ్రామ ప్రజల భూములను తీసుకొని వారికి సరైన ఉపాధి అవకాశాలు కల్పించలేదన్నారు. సింగరేణి జిఎం శాలెం రాజు మాట్లాడుతూ కురుస్తున్న ఇళ్లకు, గోడలు కూలి నీళ్ళకు రిపేర్లు చేయిస్తామన్నారు. కాలనీ అసలు ఒక్కసారిగా తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. కాలనీలో ఎవరికి ఎంత స్థలం ఉందో గుర్తించి ఆ స్థలంలో ఎంత విస్తీర్ణంలో ఇల్లు ఉంటే ఆ సైజులోని ఇంటికి నిర్మించాలని డాక్టర్ రాఘమయి అన్నారు. రిపేర్లు చేసిన ఇల్లు కూలిపోయే ప్రమాదం ఉందన్నారు. ఇంటి స్లాబులు, గోడలు నాని ఉన్నాయన్నారు. అందువల్ల రిపేర్లు చేస్తే ప్రయోజనం ఉండదన్నారు. ఈ కాలనీ ప్రజల పట్టా భూములు, ఎస్సైన్మెంట్ భూములు సింగరేణి యాజమాన్యానికి ఇవ్వటం జరిగిందన్నారు. వారికి ఉపాధి అవకాశాలు చెప్పుకోగా నిలువ నీడ లేకుండా చేయటం దారుణమన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా కిష్టారం సింగరేణి బాధితులకు న్యాయం చేయలేదన్నారు. అప్పటి ఎమ్మెల్యే వెంకట వీరయ్య మోసపూరిత మాటలతో కిష్టారం ప్రజలను ఏమార్చారన్నారు. అబద్దాలతో కాలం వెళ్ళబుచ్చారన్నారు. సింగరేణి యాజమాన్యం కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమైందన్నారు. పొల్యూషన్ తో రోగాల బారిన పడుతున్నారన్నారు. పొల్యూషన్ అధికారులు వచ్చిన సమయంలో మాత్రమే గ్రామంలో నీళ్లు చల్లి అంతా సక్రమంగా ఉన్నట్లు చేస్తున్నారన్నారు. చెట్లన్నీ నల్లగా ఉన్నాయన్నారు.బ్లాస్టింగ్ వలన చెలరేగిన దూళి, దుమ్ముతో పచ్చని చెట్లు రంగులు మార్చుకుంటున్నాయ న్నారు. గ్రామంలో డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందన్నారు. తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, డివైడర్లు నిర్మించాలని కోరుతున్నా పట్టించుకోకలేదన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ రీహేబిటేషన్ తప్పనిసరన్నారు. రెండు నెలల్లో సమస్యను పరిష్కరించకపోతే బొగ్గు త్రవ్వకాలను అడ్డుకుంటామన్నారు. మైన్ల ఎదుట ఆందోళన చేస్తామన్నారు. సమస్య పరిష్కారమయ్యే వరకు కిష్టారం ప్రజలకు అండగా ఉంటామన్నారు. అధికారులు చొరవ జూపి తక్షణ పరిష్కారం చూపాలన్నారు.









# లింగాపురం పేద ప్రజల రేషన్ బియ్యం బలిసినోళ్ల చేతుల్లోకి

**చర్ల సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లింగాపురం పంచాయతీలో రేషన్ బియ్యం అమ్ముకుంటున్న సెల్స్ మెన్ నీ తక్షణమే సస్పెండ్ చెయ్యాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్, మండల రెవెన్యూ అధికారి శ్రీనివాస్ ని డిమాండ్ చేశారు. కేవైసీ చేపించుకుంటేనే బియ్యం ఇస్తాం, లేదంటే బియ్యం ఇవ్వమని ప్రజలతో ఇష్టానుసారంగా ప్రవర్తిస్తు లింగాపురం పంచాయతీలో 50 శాతం మంది రేషన్ బియ్యం అమ్ముకుంటున్నారు. గిరిజన స్టోర్ లో బియ్యం కోసం వస్తున్న ప్రజలతోనే బియ్యం బస్తాలు బయటకి తెప్పించి బియ్యం కాటా కూడా వారితోనె పెట్టిస్తున్నారని వారు అన్నారు. లింగాపురం పంచాయతీ బియ్యం తినని వారు ఎవరైనా ఉంటే కేజీ బియ్యం10 రూపాయలకే కొంటానని ప్రజలదగ్గర కొంటున్నారు. కావున తక్షణమే లింగాపురం పంచాయతీనీ సస్పెండ్ చెయ్యాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం అని పేర్కొన్నారు. ఇవాళ ప్రభుత్వాలు ఏ అంశాలు లేకుండా రేషన్ బియ్యం ఇస్తున్నామని చెప్పి ప్రభోగాలు పలుకుతున్నారు. ఎటువంటి అంశం లేకుండా కేవైసీ లేకుండా లింగాపురం ప్రజలకు రేషన్ బియ్యం ఇవ్వాలని చెప్పి తక్షణమే



లింగాపురం పంచాయతీలో ఉన్న సేల్స్ మెని సస్పెండ్ చేసి కొత్త సేల్స్ మెన్ నీ లింగాపురం పంచాయతీలో ఏర్పాటు చేయాలని కోరుతున్నాం లేనియెడల లింగాపురం పంచాయతీ ప్రజలతో ప్రజా ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిద్ధి జానకమ్మ, పాముల అమరావతి, జక్కా అనసూర్య, కట్ట కళావతి, మైప కుమారి, జెట్టి కమల, సిద్ధి సరోజన, తడికల రాంబాబు, కొంగూరు సోమన్న తదితరులు పాల్గొన్నారు

## అశ్వారావుపేటలో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి



**అశ్వారావుపేట రూరల్ సెప్టెంబర్ 10 నవభూమి:** తెలంగాణ తల్లి వీరనారి, ఉద్యమమే ఊపిరిగా పేదల అభివృద్ధే ధ్యేయంగా వెట్టిచాకిరి విముక్తిని పారద్రోలి, భూమి కోసం, భుక్తి కోసం పోరాడిన ధీరాశాలి మన జాతి ఆణిముత్యం తల్లి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని మంగళవారం అశ్వారావుపేట పట్టణంలో ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట పట్టణ రజక వృత్తిదారుల సంఘం ప్రెసిడెంట్ బుక్కురి బుజ్జిబాబు మాట్లాడుతూ తెలంగాణ ధిక్కార స్వరానికి నిలువుటద్దం మహిళా లోకానికి స్ఫూర్తి ధీర వనిత అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ గుమ్మడి ఆదినారాయణ, సెక్రటరీ గాడిచర్ల శ్రీను, ప్రచార కార్యదర్శి పల్లంటి రామ్ సాయి, రజక సంఘ సభ్యులు తలుపుల నాగేశ్వరరావు, గుమ్మడి అప్పన్న, గుమ్మడి శ్రీను, గుమ్మడి పోలరాజు, ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఘనంగా వీరవనిత ఐలమ్మ వర్ధంతి



**ఎర్రుపాలెం,నవభూమి, సెప్టెంబర్ 10 :** రజాకార్ల అరాచకాలపై ఆగ్రహించి వీరోచిత పోరాటం చేసిన వీరవనిత చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతిని మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎర్రుపాలెం మండల రజక సేవా సంఘం నాయకులు తుపాకుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలోజరిగిన వర్ధంతి కార్యక్రమంలో పలువురు ఐలమ్మ వీరోచత పోరాటంపై మాట్లాడారు. ఈ సందర్భంగా నాగేశ్వర రావు మాట్లాడుతూ తెలంగాణలో గ్రామ గ్రామాన సాగిన రజాకార్ల అరాచకాలతో ఆగ్రహించిన ఎందరో త్యాగధనుల వీరోచిత పోరాటాలతో బానిస సంకెళ్లు తెంచుకున్నాయన్నారు. ఆంధ్ర మహాసభ సంఘం నడిపించిన ఆ ఉద్యమం లో పోరాడిన వారిలో అగ్రగామి చిట్యాల ఐలమ్మ అని అన్నారు.తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన వీరవనిత చిట్యాల ఐలమ్మ రజక కుటుంబంలో పుట్టి పెత్తందారుల గుండెలో తుపాకి గుండును పేల్చిందని రజకారులు దేశ్ ముక్ ల ఆగడాలను చీల్చిచెండాడిన వీరవనిత చిట్యాల ఐలమ్మ అని ఆమె త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాలాజీ, విజయబాబు తదితర రజక సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అయ్యవారిపేటలో వైద్య శిబిరం: పేరూరు వైద్యాధికారి రహిల్

**వాజేడు సెప్టెంబర్ 10 నవభూమి :-** మండలంలోని పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అయ్యవారిపేటలో మంగళవారం ప్రాథమిక వైద్యాధికారి రహిల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. 128 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి జ్వరం, దగ్గు,జలుబు, కీళ్ల నొప్పులు ఉన్న వ్యక్తులకు తగు మందులు అందజేశారు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శ్రీను, ఏఎన్ఎం శ్రీదేవి,శారదా ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## సిపిఎం ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి సభ





**తల్లాడ, నవభూమి, సెప్టెంబర్ 10:** తల్లాడ స్థానిక సిపిఎం ఆఫీస్ లో మంగళవారం నాడు ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించిన మాదినేని ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవ సభ శీలం సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన సిపిఎం ఆఫీస్ తల్లాడ లొ జరిగింది. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండల ఇంచార్జ్ మాదినేని రమేష్. మాట్లాడుతూ ఈరోజు రాజకీయ లబ్ధి కోసం ఆనాడు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటానికి హిందూ ముస్లిం పోరాటం చిత్రీకరించే ప్రయత్నం బిజెపి చేస్తుందని ఆ పోరాట కాలంలో బిజెపి పార్టీ లేదని అన్నారు ఆనాడు బిజెపి మాతృ సంస్థ అయినా ఆర్ఎస్ఎస్ మాత్రమే ఉందన్నారు సాయుధ పోరాటాన్ని రాజకీయ లబ్ధి కోసం టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలో తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నాయని ఆనాడు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిన సజీవ సాక్ష్యం నాటి అమరవీరుల త్యాగాలని భూమికోసం భుక్తి కోసం సాగిన పోరాటంలో అనేకమంది అమరులయ్యారని అనేక గ్రామాల్లో ఇప్పటికే వారి స్తూపం గుర్తురుగా మారిపోయాయని అన్నారు. ఈ సభలో సీనియర్ నాయకులు తాత భాస్కరరావు మండల కార్యదర్శి అయినల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్ రావు, కళ్యాణ్ కృష్ణయ్య, పులి కృష్ణయ్య, షేక్ నన్నే సాహెబ్, కట్ట దుర్గయ్య, ప్రకాష్ రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తుఫాన్‌తో నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలి

**కారేపల్లి ,నవభూమి, సెప్టెంబర్ 10:** తుఫాన్ తో దెబ్బకు నష్టపోయిన పంటలకు ప్రభుత్వం పరిహారం ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. తుఫాన్‌తో నష్టపోయిన పంటలను అధికారులు వెంటనే సర్వే జరిపి ప్రభుత్వానికి నివేధిక ఇవ్వాలనికోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మంగళవారం వ్యవసాయాధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ వర్షాలతో పత్తి, మిర్చి, వరి, మొక్కజన్న వంటి పంటలకు తీరని నష్టం వాటిల్లిందని, రైతులకు ప్రభుత్వం భరోసా కల్పించకపోతే గుండె చెదిరే అవకాశం ఉందన్నారు. రైతులు పంటలు నష్టపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారని వారి పంటలను అధికారులు సర్వే జరిపి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని కోరారు. రైతులు రూ.వేలాది పెట్టుబడి పెట్టిన పంటలు నష్టపోయారని వారికి ఎకరాలు రూ.25 వేలు పరిహారం ఇవ్వాలని కోరారు. కోతలకు గుర్రై, మేట వేసిన పోలాల బాగు చేసుకోవటానికి రూ. 50వేలు అందించాలన్నారు. వర్షాలకు విద్యుత్ ల్కెన్లు, ట్రాన్స్‌పార్మర్లు దెబ్బతిన్నాయని వాటిని వెంటనే పునరుద్దించాలన్నారు. ప్రభుత్వ రుణమాఫీ వర్తించక, పెట్టుబడికి రైతు భరోసా ఎకరాకు రూ. 15వేలు ఇవ్వక రైతులు



ప్రభుత్వంపై అగ్రహంగా ఉన్నారని, ఆ అగ్రహం ఉద్యమంగా మారకముందే రైతు భరోసా, రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాసీపీఐ(ఎం) మండల కార్యదర్శి కె.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాష్, ముండ్ల ఏకాంబరం, తుపాకుల దర్గులు, అజ్మీర లచ్చిరాం, భూక్య సరిరామ్, సక్రు, రాములు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- **టిజేయస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ కోపగాని శంకర్ రావు**

**గుండాల సెప్టెంబర్ 10 నవభూమి:** గుండాల మండలంలో తెలంగాణ జన సమితి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమము ప్రారంభమయ్యింది. పలు గ్రామాలు నుండి వచ్చిన కార్యకర్తలు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలో సీనియర్ నాయకులకు పలువురికి శంకర్రావు పార్టీ క్రియాశీలక సభ్యత్వాలను అందజేశారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు ప్రొఫెసర్ కోదండరాం కి బాసటగా నిలిచి టీజెయస్ పార్టీని మండల గ్రామ స్తాయి వరకు నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు. గత పది ఏళ్లుగా టిఆర్ఎస్ పాలన ప్రజా కంటకంగా మారిందని బీసీలు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 27 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పొందితే టిఆర్ఎస్ ప్రభుత్వంలో 18 శాతం కి తీసుకొచ్చారు. దేశంలో బీహార్ తరహా కుల గణన చేసి బీసీ లకు న్యాయం చేకూరాలని, కాంగ్రెస్ పాలిత రాష్టాలు ఐన కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, రాష్టాలలో కామారెడ్డి రెడ్డి డిక్లరేషన్ ను అమలు చేసి ఎన్ని కల లొ



ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలాలి డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కో ఆర్డినేటర్ షేక్ సర్దార్, ఖమ్మం టౌన్ కో ఆర్డినేటర్ బెల్లంకొండ నాగేశ్వరావు, గుండాల మండల అధ్యక్షులు గొల్లపల్లి రమేష్, నాయకులు గడ్డం రాములు, గడ్డం భద్రయ్య పాల్గొన్నారు.

## పోరాటాలతోనే సమస్యల పరిష్కారం- సీపీఎం

**ఖమ్మం రూరల్, నవభూమి, సెప్టెంబర్ 10:** పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని కామంచికల్లు, పోలేపల్లి, గోళ్ళ పాడు గ్రామాల్లో సీపీఎం గ్రామ శాఖ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. పార్టీ నిర్మాణ పద్ధతులను కార్యకర్తలకు వివరించారు. ఈ సందర్భంగా కామంచికల్లు సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శిగా ప్రతాపనేని వెంకటేశ్వర్లు, గోళ్ళపాడు శాఖ కార్యదర్శిగా కొండం కరుణాకర్, పోలేపల్లి శాఖ కార్యదర్శిగా దుండిగల రాంబాబులను ఏకగ్రీవంగా



ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం ఖమ్మం రూరల్ మండల ఇన్చార్జ్ ఉరడీ సుదర్శన్ రెడ్డి, నాయకులు పొన్నెకంటి సంగయ్య, వడ్లమూడి నాగేశ్వరరావు, చామకూరి రత్నం, రాంబాబు, వెంకటయ్య, చెరుకూరి రామకృష్ణ, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

# నా ఖమ్మం కోసం-నేను"సేవా కార్యక్రమంలో లయన్స్ క్లబ్, నిత్యావసరాల కిట్లు పంపిణీని అభినందించిన కలెక్టర్



**ఖమ్మం, నవభూమి బ్యూరో,సెప్టెంబర్10:** మున్నేరు వరద భాదితుల సహాయార్థం జిల్లా కలెక్టర్ పిలుపుమేరకు నా ఖమ్మం కోసం - నేను.. సేవా కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల కిట్లు లను పంపిణీకి సిద్ధం చేశారు. వాటి యొక్క వివరాలను కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ని మర్యాదపూర్వకంగా కలిసి తెలియజేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితులలో మీ వంతు సాయం అందిస్తున్నందుకు లయన్స్ క్లబ్ సభ్యులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ తదితరులు ఉన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం దృఢమైన పోరాటం అవసరం: రాసూరి శంకర్




**రుద్రంపూర్ సెప్టెంబర్ 10 నవభూమి:** సివిల్ డిపార్ట్మెంట్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులతో కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో ఒక సమావేశం జరిగింది. సంఘం అధ్యక్షులు రాసూరి శంకర్ మాట్లాడుతూ సింగరేణి కార్మిక సంఘాల ఎన్నికల్లో ఏఐటీయూసీ, ఐఎన్‌టీఎస్‌సీ గుర్తింపు సంఘాలు గా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణిలో సుమారు 40,000 మంది రెగ్యులర్ కార్మికులతో పాటు, 30,000 మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారు. ఈ కాంట్రాక్ట్ కార్మికులు కూడా సింగరేణి లో వివిధ విభాగాల్లో ముఖ్యంగా అండర్ గ్రౌండ్ మైన్స్, ఓపెన్ కాస్ట్ మైన్స్, వర్క్‌షాపులు, ఇతర విభాగాల్లో పని చేస్తూ ఉత్పాదకతలో ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. అత్యల్ప వేతనాలతో ఈ కాంట్రాక్ట్ కార్మికులు పని చేస్తున్నందున, వారి హక్కులను కాపాడటానికి యాజమాన్యంతో చర్చించి, 22వ నంబర్ జీవోను అమలు చేయాలని, సింగరేణి లాభాల్లో వాటా కల్పించాలంటూ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి మడిపల్లి కరుణాకర్, డివిజన్ ఉపాధ్యక్షులు గూడెల్లి యాకయ్య, కార్యదర్శి సాజిద్ పాషా, విజయ్ మరియు పలువురు కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# పంట ముంపునకు గురైన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలి




**ఎర్రుపాలెం, నవభూమి, సెప్టెంబర్ 10 :** బంగాళా ఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం వలన కురిసిన భారీ వర్షాలకు వరద ప్రవాహానికి నీట మునిగి పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం పంట నష్ట పరిహారం అందించాలని సిపిఎం పార్టీ మండల కమిటీ కార్యదర్శి దివ్వెల వీరయ్య అన్నారు. ఎర్రుపాలెంలోని రామిశెట్టి పుల్లయ్య భవన్లో రైతు సంఘం నాయకుల ప్రత్యేక సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ దెబ్బతిన్న పెసర,మినుము పంటలకు మాత్రమే పంట నష్ట%శీ% పరిహారం చెల్లిస్తారని అంటున్నారని వరి, పత్తి,మిర్చి,మొక్కజొన్నతో పాటు ముంపుకు గురైన అన్ని పంటలకు నష్ట పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తుఫాను కారణంగా పంట పొలాలు ముంపుకు గురి కాగా కొన్ని పంటలకు మాత్రమే ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తుందని పైరుకు నష్టపరిహారం రాదని వ్యవసాయ అధికారులు చెబుతున్నారని అన్నారు. నీట మునిగి 50 శాతం ముంపుకు గురైన అన్ని పంట పొలాలకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నీట మునిగిన ప్రతి ఒక పంట పొలాలకు నష్ట పరిహారం చెల్లించకపోతే రైతు సంఘం,సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో పంట నష్టపోయిన రైతులందరిని సమాయత పరిచి పెద్ద ఎత్తున ప్రభుత్వంపై పోరాటాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. నేటి నుండి జరగనున్న సిపిఎం పార్టీ గ్రామశాఖ మహాసభలలో రైతు రుణమాఫీ,రేషన్ కార్డులు, ఇండ్లు,ఇళ్ల స్థలాలు గ్రామ స్థాయిలో గల తదితర సమస్యలపై సమావేశాల లో చర్చించి ప్రజలను సమాయత్త పరిచి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సగుర్తి సంజీవరావు, నాగులవంచ వెంకటరామయ్య, దూదిగ%శీ% బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో పాటు పలువురికి ఉపాధినివ్వాలి

■ ఐటిడిఏ పిఓ రాహుల్







**కొత్తగూడెం (భద్రాచలం) సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** నిరుద్యోగులైన గిరిజన యువతి యువకులు, గిరిజన రైతులు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ రకాలైన సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొంది వారి కుటుంబాలను పోషించుకోవడమే కాక పదిమందికి మార్గదర్శకులుగా నిలవాలని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం నాడు ఎం ఎస్ ఎం ఈ యూనిట్ ద్వారా చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకొని జీవనాధారం పెంపొందించుకోవడానికి చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకుంటున్నా యూనిట్ సభ్యులను ఆయన కలిసి పరిశ్రమ స్థాపనకు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా దుమ్ముగూడెం మండలంలోని సమ్మక్క సారక్క చిల్లి యూనిట్ నిర్మించుకుంటున్న స్థలాన్ని పరిశీలించారు. చిల్లి యూనిట్ ఏర్పాటుకు 40 లక్షల రూపాయలు యూనిట్ కాస్ట్ కాగా 24 లక్షల రూపాయలు సబ్సిడీ నాలుగు లక్షల రూపాయలు కంట్రీ భూషణ్ 11 లక్షల 79 వేలు బ్యాంకు రుణం మంజూరుతో ఈ యూనిట్ ను ఏర్పాటు చేసుకున్నారని, అలాగే దుర్గ భవాని సెంట్రింగ్ యూనిట్ 25 లక్షలు కాస్ట్ కాగా 15 లక్షలు సబ్సిడీ, 2,50, వేలు కంట్రిబ్యూషన్, 7,50 వేలు బ్యాంకు రుణం మంజూరు అయిందని, లచ్చిగూడెంలోని శ్రీ సీతారామ కాంక్రీట్ మిషన్ యూనిట్ కాస్ట్ 12 లక్షలు, 7,20,000 కంట్రిబ్యూషన్, బ్యాంకు లోను 360000 మంజూర అయిందని, ఆర్లగూడెంలోని శ్రీరామ్ డైరీ యూనిట్ 10, 33000 కాస్ట్ కాగా 1, 3000 కంట్రిబ్యూషన్, 3 లక్షల పదివేలు బ్యాంకు లోను, 6,20,000 సబ్సిడీ మంజూర అయిందని, అలాగే లక్ష్మీ నగరంలోని చిల్లి యూనిట్ 40 లక్షలు కాస్ట్ కాగా 24 లక్షలు సబ్సిడీ 12 లక్షలు బ్యాంకు రుణము 4 లక్షలు కాంట్రిబ్యూషన్ తో నెలకొల్పుకున్నారని అన్నారు. ప్రస్తుతం ఈ యూనిట్ కొన్ని కారణాల వలన ఆగిపోవడం జరిగిందని, ఎంస్ ఏం ఇ పథకము ద్వారా రుణాలు మంజూరైన యూనిట్ దారులు పక్కా ప్రణాళికతో పరిశ్రమలు నడిపించి మార్కెట్ సౌకర్యం కల్పించుకొని మీ కుటుంబాలను పోషించుకోవడమే కాక పదిమంది కుటుంబాలకు జీవనోపాధి కల్పించాలని, పక్కనే చతిస్గడ్ రాష్ట్రం లోని గ్రామాలు అందుబాటులో ఉన్నందున మీరు తయారు చేస్తున్న వస్తువులను మార్కెటింగ్ చేసుకునే విధంగా వెసులుబాటు కల్పించుకోని తక్కువ పెట్టుబడి తో అధిక లాభాలు పొందాలని అన్నారు. ఆర్లగూడెంలోని డైరీ ఫార్మ్ పెట్టుకుంటున్న రైతుకు పశువుల ద్వారా వచ్చే మూత్రమును నిలువ చేసుకొని సేంద్రియ ఎరువు తయారు చేసుకోవచ్చు అని దాని ద్వారా పంటలు పండిస్తే ఎటువంటి రోగాలు దరిచేరవని అన్నారు. రైతు తన పొలంలో డ్రాగన్ కి సంబంధించిన పండ్లతోటను స్వయంగా మోటార్ సైకిల్ పై వెళ్లి పరిశీలించి డ్రాగన్ తోట తో పాటు సేజనలకు సంబంధించిన పండ్లతోటలు మునగ చెట్లు పెంపకం చేసుకొని జీవనోపాధి పొందాలని రైతుకు సూచించారు. అనంతరం చిన్న నల్లబల్లిలోని అంగన్వాడి సెంటర్ మరియు ఆర్లగూడెంలోని జిపిఎస్ పాఠశాలను తనిఖీ చేసి చిన్నారులకు తప్పనిసరిగా న్యూట్రిషన్ ఫుడ్ అందించాలని రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, అలాగే జిపిఎస్ పాఠశాలలోని నాలుగో తరగతి పిల్లల చేత గుణకారాలు బాగాహారాలు బోర్డు పైన రాయించి సంతృప్తి వ్యక్తం చేస్తూ పాఠశాల చుట్టూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం హేమంత్ ని,జేడీఎం హరికృష్ణ, డి ఈ హరీష్, ఏఈ వెంకటేశ్వర్లు, రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ మద్దిశెట్టిని అభినందించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**జులురుపాడు, సెప్టెంబర్ 10 (నవభూమి ప్రతినిధి)-** మండల పరిధిలోని పాప కొల్లు గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు,పలు అవార్డుల గ్రహీత ఉత్తమ ఉపాధ్యాయులు మద్దిశెట్టి వెంకటేశ్వరరావు ను మంగళ వారం వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ వారి స్వగృహానికి వెళ్లి ఘనంగా సన్మానించారు. డాక్టర్ మద్దిశెట్టి రాష్ట్ర,జాతీయ స్థాయిలో పొందిన పురస్కారాలు అవార్డులు బంగారు పతకాలు పట్ల హర్షం వ్యక్తం చేశారు. వాటి గురించి విశేషాలు అడిగి తెలుసుకున్నారు. మద్దిశెట్టి ఆయన పొందిన మేమొంటోలు,జ్ఞాపికలు,పతకాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దిశెట్టి వంటి ఉత్తమ ఉపాధ్యాయులు మన నియోజక వర్గంలో వుండటం మనకు గర్వ కారణమని ప్రస్తుతించారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.

విద్యా రంగ అభివృద్ధికి ఆయన సలహాలు,సూచనలు తీసుకునే విధంగా ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు.

ఈ కార్య క్రమంలో ఎమ్మెల్యే తో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, రోకటి రంగారావు తదితరులు ఉన్నారు.



## వనవాసీ కళ్యాణ పరిషత్‌కు వితరణ ఆదివాసీ విద్యార్థులకు భోజన ఏర్పాట్లు



**చర్ల సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్లలోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థులకు జవ్వాది నరేంద్ర బాబు – సుజాత దంపతులు 50 కేజీల బియ్యం, పండ్లు, బిస్కట్స్, స్వీట్స్ లతో పాటు భోజనం ఏర్పాటు చేసారు. తన మనవరాలు పగడాల సంతోష్ గీతాంజలి దంపతుల కుమార్తె ఆద్య జన్మదినం సందర్భంగా ఈ వితరణ అందచేసారు. మంగళవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో సీనియర్స్ ప్రెస్ క్లబ్ అద్యక్షుడు జవ్వాది మురళీకృష్ణ, సంస్థ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్ కు అందచేశారు. నరేంద్ర బాబు వితరణ పట్ల వనవాసీ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత కమిటి సభ్యులు కోరం సూర్యనారాయణ, తాటి పాపారావు, వేములపల్లి ప్రవీణ్, గోగికార్ రాం లక్ష్మణ్, గొంది ప్రసన్న ధన్యవాదములు తెలిపారు

## గౌతమ్‌పూర్ 8 ఇంక్లైన్ కాలనీలో లింగదీపోత్సవం

### 365 దీపాల వెలుగులో శ్రద్ధతో పూజలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న టూ టౌన్ సీఐ రమేష్



**రుద్రంపూర్ సెప్టెంబర్ 10 నవభూమి:** శ్రీ శ్రీ సిద్ధి విగ్నేశ్వర నవరాత్రుల మహోత్సవం సందర్భంగా గౌతమ్ పూర్ 8 ఇంక్లైన్ కాలనీలో గణేశుని మండపంలో లింగదీపోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 365 దీప కుందులు వెలిగించి, దీపోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టూ టౌన్ సీఐ రమేష్ కుమార్ పాల్గొని దీపార్చన చేశారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలు ఐక్యంగా కలిసిమెలిసి, భక్తి శ్రద్ధలతో నవరాత్రులు ఘనంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండప కమిటీ అధ్యక్షుడు సొప్పరి క్రాంతి, తాతపూడి అనిల్, అఖిల్, లోకేష్, జీవన్, దేవేందర్, రాము, శ్రీను, వంశి, స్వరూప్, ఆశిస్, మహేష్, శ్రవణ్, రిషి, రావి, మీటు, మహిళ భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కబ్జాదారుల నుండి చెరువులను పరిరక్షించాలని రాష్ట్ర ఫిషరీస్ కోపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ ఛైర్మెన్‌కి వినతి పత్రం

### అందచేసిన సామాజిక నాయకులు కోడి సృజన్

**జన్నారం, నవభూమి :-** మండల కేంద్రంలోని మరియు ఆయా గ్రామాల్లో చెరువులు పూర్తిగా కబ్జాకు గురయ్యాయని వాటిని త్వరిత గతిన కబ్జాల నుండి విడిపించి, కబ్జాకు పాల్పడిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం హైదారాబాద్ లోని మసబ్ ట్యాంక్ లోని మత్స్య భవన్లో తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కో–ఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ ఛైర్మెన్ శ్రీ మెట్టు సాయి కుమార్ ని కలిసి వినతి పత్రం అందించిన నాయకులు కోడి సృజన్. అనంతరం ఛైర్మెన్ మెట్టు సాయి కుమార్ స్పందిస్తూ అతి త్వరలో కబ్జాలకు గురైన చెరువులపై అధికారులతో సర్వే చేపించి తగు చర్యలు ..

## వాడవాడలా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు జరపాలి

- 21న హైద్రాబాద్లో రాష్ట్ర స్థాయి తెలంగాణ విలీన దీనోత్సవ సభ
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా



**కొత్తగూడెం సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** నిజాం రాజుకు వ్యతిరేకంగా ప్రజలను పోరాటాల వైపు నడిపించి తెలంగాణకు విముక్తి కలిగించి విశాల భారతంలో విలీనం చేసిన నాటి కమ్యూనిస్టు పోరాట యోధులు, అమరవీరులను స్మరించుకుంటూ సెప్టెంబర్ 11 నుంచి 17వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా పార్టీ, ప్రజా సంఘాల శ్రేణులకు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ నుంచి మంగళవారం గూగుల్ మీట్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా సమితి సమావేశం నిర్వహించర్రు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ నిజాం రాచరిక పాలనలో వెట్టిచాకిరి, అంటరానితనం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, కటిక దారిద్ర్యం హైద్రాబాద్ రాష్ట్ర ప్రజలను వెంటాడుతున్న తరుణంలో కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో ఆంధ్ర మహాసభ సంఘటిత ఉద్యమాలకు పిలుపునిచ్చి నిజాం రాచరిక వ్యస్థను కూల్చివేయడం జరిగింది, ఈ మహోద్యమంలో ఎందరో కమ్యూనిస్టులు, ఉద్యమకారులు నేలకొరిగారని వారి త్యాగాలను నేటితరానికి వివరించాల్సిన అవసరం ఉందన్నారు. నాడు రైతాంగ పోరాటంలో పంచిన భూముల్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మూడో వంతు కూడా పంచలేదని విమర్శించారు. కొంత మంది అవకాశవాదులు పోరాటాన్ని తామే చేసినట్లుగా చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సాయుధ పోరాటానికి తామే వారసులమంటూ బిజెపి నాయకులు రాజకీయంగా లబ్దిపొందేందుకు ప్రయత్నిస్తున్నారని, తెలంగాణ విముక్తికోసం త్యాగాలు చేసిందేవరో ప్రజలకు తెలుసన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఈ నెల 11 నుంచి 17వరకు గ్రామగ్రామాన ఉత్సవాలు నిర్వహించి సభలు, సమావేశాలు, జెండావిష్కరణ కార్యక్రమాలు చేపట్టి నాటి కమ్యూనిస్టుల స్ఫూర్తిని చాటాలని, సెప్టెంబర్ 21న హైద్రాబాద్లో జరిగే తెలంగాణ విలీన దీనోత్సవ సభకు జిల్లా నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## సింగభూపాలెం చెరువుకట్ట పటిష్టం చేసేందుకు కృషి

- గతపాలకుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదకర స్థాయికి చేరిన చెరువుకట్ట
- నష్టం జరగకుండా ఇరిగేషన్ అధికారులు సత్వర చర్యలు చేపట్టాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా
- సింగభూపాలెం చెరువు కట్టను సందర్శించిన సిపిఐ బృందం



**కొత్తగూడెం (సుజాతనగర్) సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** సుజాతనగర్ మండల, పరిసర గ్రామాల రైతులకు ప్రధాన నీటివనరుగా ఉన్న సింగభూపాలెం చెరువు కట్టను పటిష్టం చేసి రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషి చేస్తున్నారని, ఇప్పటి వరకు జరిగిన నష్టంపై ప్రభుత్వానికి నివేదిక అందించి రైతులకు న్యాయం చేస్తామని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. మండలంలోని సింగభూపాలెం చెరువు కట్ట, పరివాహక ప్రాంతాలు, వ్యవసాయ భూములను మంగళవారం సిపిఐ ప్రతినిధివరుండం సందర్శించి పరిశీలించింది. ఈ సందర్బంగా సాబీర్ పాషా మాట్లాడుతూ చెరువు పరివాహక రైతులు అధైర్య పడొద్దని సూచించారు. చెరువుకట్ట పరిస్థిని ముందస్తుగానే గుర్తించి ఇటీవల స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు నీటి పారుదల శాఖా అధికారులతో మాట్లాడి నివేదిక సిద్ధం చేయలని ఆదేశించినట్లు తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంవల్ల చెరువుకట్టకు ఇలాంటి దుస్థితి ఏర్పడిందని, రూ.26 కోట్ల వ్యయంతో చేపట్టిన ప్రాజెక్టు అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించి కుంగిపోతోందని, ఈ పనుల్లో జరిగిన అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. జిల్లాతోపాటు నియోజకవర్గంలో సీతారామ ప్రాజెక్టు నీటి పారుదలకు కూనంనేని కృషి చేస్తున్నారని, అదేవిదంగా చెరువును పర్యాటక ప్రాంతంగా మార్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. అధివర్షాలవల్ల చెరువుకట్ట కృంగిపోయిందన్నారు. ప్రజలకు, రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని నీటిపారుదల అధికారులకు సూచించారు. మిర్చి వరి పత్తి కూరగాయలు ఉద్యానవన పంటలకు వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు వ్యవసాయ అధికారులు సర్వే చేసి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు, జిల్లా సమితి సభ్యులు చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, తాళ్ల వెంకటేశ్వర్లునాయకులు భాగం శేషభూషణం, తాళ్లూరి పాపారావు, తాళ్లూరి ధర్మారావు, పొదిల శ్రీనివాసరావు, వీర్ల మల్లేష్ ఏఐటీయూసీ, బొడ్డు కేశవరావు, కొమారి కృష్ణ, మూడు గణేష్, భాగం కృష్ణ, దండు నాగేశ్వరరావు, గడ్డం రాజేందర్, దండు సురేష్, ఆకుల వెంకన్న, శీలపోగు సురేష్ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాకాసి తండా వరద బాధితులకు అన్నం, నీళ్లు ఇచ్చి మానవత్వం చాటుకున్నారు

- మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్

**తిరుమలాయపాలెం నవభూమి సెప్టెంబర్ 09–** నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మున్నేరు వరద ప్రహం తో ఉప్పంగడం వలన మండలంలోని రాకాసి తండా పూర్తిగా కొట్టుకపోవటంతో పరిసర ప్రాంతాలు మొత్తం మునిగిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న రాకాసి తండా ప్రజలకు నేనున్నానంటూ అన్నదానం, నీళ్ల దానం చేసి కొంతమంది ప్రజలను ఆదుకున్నారు, రాకాసి తండా ప్రజలకు సోమవారం దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ స్వచ్ఛందంగా సొంత ఖర్చులతో మూడు వందల మందికి అన్నం తయారుచేసి ,నీళ్ల ఏర్పాటు చేసి స్వయంగా ఆ పరిసర ప్రాంతాల ప్రజల్లోకి వెళ్లి పంచి పెట్టడం జరిగినది మరియు తండా ప్రజల కొరకు రోజు వచ్చి తన వంతుగా అండగా నిలిచారు అందుకు స్పందించిన రాకాసితండా ప్రాంత ప్రజలు ఉన్నం రాజశేఖర్ కు కృతజ్ఞతలు తెలిపినారు ఈ రోజు అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పీవీ రామకృష్ణ ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ ఎంపీఓ సూర్యనారాయణ



పంచాయతీ కార్యదర్శి అనూష మండల కాంగ్రెస్ నాయకులు పత్తి నాగేశ్వరరావు మాజీ ఎంపీటీసీ పాపా నాయక్ ఆశీర్వాదం రమణ షకీల్ నాగుల్ మీరా మోహన్ మధార్ తదితరులు పాల్గొన్నారు

# ఆత్మహత్యకు పాల్పడ్డ కానిస్టేబుల్ మృతదేహం లభ్యం





**కొత్తగూడెం సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** మానసిక ఒత్తిడి తట్టుకోలేక శుక్రవారం ఉదయం భద్రాచలం బ్రిడ్జి పై నుండి గోదావరిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్న కానిస్టేబుల్ రమణా రెడ్డి (46) (గల్లంతైన) మృతదేహం నెల్లిపాక వద్ద సోమవారం అర్ధరాత్రి లభించింది. భద్రాచలం మార్చురీకి తరలించారు.భద్రాచలం నుండి సుమారు 15 కిలోమీటర్ల దూరం లోని నెల్లిపాక వరకు కొట్టుకు వెళ్ళింది.నాలుగు రోజులు నీళ్లలో నానడం వల్ల ఉబ్బిపోయింది. మృతదేహం అక్కడి మత్స్యకారులకు దొరికినట్టు సమాచారం. మంగళవారం శవ పరీక్ష అనంతరం అంతక్రియలు పూర్తయ్యాయి. పూర్తిగా గుర్తుపట్టలేని స్థితిలో ఉన్న మృతదేహాన్ని చేతికి ఛాతి మీద ఉన్న కుట్లతో గుర్తుపట్టినట్టు తెలుస్తుంది నాలుగు రోజులు పాటు కుటుంబ సభ్యులు మిత్రులు మృతదేహం కోసం తీవ్రంగా గాలించారు. ఈ నాలుగు రోజులు పాటు కుటుంబా వేదన వర్ణనాతీతం. జీవితంలో వరుస సంఘటనలు, మానసిక ఒత్తిడి తట్టుకోలేకపోతున్నా అంటూ సెల్ఫీ వీడియో తీసి శుక్రవారం కానిస్టేబుల్ రమణారెడ్డి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆయనకు భార్య కొడుకు ఉన్నారు. రమణా రెడ్డి కొత్తగూడెం టూ టౌన్ లో పనిచేస్తూ, క్లూస్ టీం లో ఉన్నారు. పాల్వంచ లో నివాసం ఉంటున్నారు

# ఎస్పీ కార్యాలయంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి





**కొత్తగూడెం సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** జిల్లా ఎస్పీ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా అడిషనల్ ఎస్పీ పరితోష్ పంకజ్ పాటు పోలీస్ అధికారులు ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ వీరవనిత చిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి అని తెలిపారు. వెనుకబడిన కులంలో జన్మించి కులవృత్తే జీవనాధారంగా జీవిస్తున్న చాకలి ఐలమ్మ కి దళారులతో ఎదురైన అవమానాలకు ఎదురొడ్డి వారిపై నిర్విరామ పోరాటం చేసి దొరల పాలనకు చరమగీతం పాడిన వీరమహిళ అని అన్నారు. ఆమె పోరాటంతో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, సీఐ శ్రీనివాస్, సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఎంటిఓ సుధాకర్, కార్యాలయ ఏవో జయరాజు పాల్గొన్నారు.

# తెలంగాణకే ఆదర్శప్రాయురాలు చాకలి ఐలమ్మ

■ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి



**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 10 :** చిట్యాల ఐలమ్మ జీవన ప్రస్థానం తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. మంగళవారం రాత్రి రహదారిలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం దగ్గర ఉన్న ఐలమ్మ గ్రహానికి గజమాలవేసి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఘన నివాళులర్పించారు. చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఐ, సిపిఎం, ఉద్యోగ సంఘాలు, తోపాటుగా ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, మైనార్టీ సంఘాలు, వివిధ ప్రజాసంఘాలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ వివక్ష, అణిచివేతకు వ్యతిరేకంగా స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం పోరాడి బహుజన కులాల కీర్తిని పతాక స్థాయిలో చేర్చారని కొనియాడారు. బి .ఆర్. ఎస్ నాయకులు అనేకమంది చాకలి ఐలమ్మ యొక్క స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామని చెప్పి ఆమె యొక్క ఆశయాలను మర్చిపోయారన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల కోసమే పనిచేస్తుందన్నారు.చాకలి ఐలమ్మ యొక్క ఆశయాలను ముందుకు తీసుకుపోతుందన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ త్వరితగతిన కులగలను చేపట్టాలన్నారు.తద్వారానే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు.సిపిఐ నాయకులు దండు ఆదినారాయణ, సిపిఎం నాయకులు పాండురంగారావు లు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాటాలను, త్యాగాలను స్మరించుకున్నారు. సత్తుపల్లి పట్టణ రజక సంఘం అధ్యక్షులు వీరువాడ నాగభూషణం ఆధ్వర్యంలో ధోబి గాట్ లో పెద్ద ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ సత్తుపల్లి రజక సంఘం పట్టణ అధ్యక్షులు వీరువాడ నాగభూషణం ఐలమ్మ చరిత్ర వివరించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజలా రాణి, ఎమ్మార్పీఎస్ నాయకులు పింగిలి సామెల్, మాల మహానాడు నాయకులు సుదర్శన్, రిటైర్ ఉద్యోగస్తుల సంఘం నాయకులు వైకుంఠ రావు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శ్రీనివాస్, రజక సంఘ నాయకులు బలుసుపాటి దను,టోపీ శ్రీను, ఐ ఎన్ టి సి నాయకులు బాలాజీ, వివిధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు.

# ఓ మనిషీ..ఈ జీవితం విలువైనది



**బూర్గంపాడు సెప్టెంబర్ 10 సెనగ మల్లేష్ / నవభూమి:** దేవుడు మనిషికి ఇచ్చిన ఆయుషుని ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటున్నాడు. దేవుడు ఇచ్చిన సమయమును ఎవరికోసం ఖర్చు చేస్తున్నాడు. సంపాదన కోసమా మనిషి పుట్టినది. పోయేటప్పుడు అది తీసుకొని పోలేము కదా! పోతున్న వారిని చూచుట లేదా బ్రతికున్న మనకు వారు పాఠమే కదా. మరణము చూడక బ్రతుకు నరుడు ఎవరు మహాత్ములైన మరణించాల్సిందే కదా. మరణానికి చిన్న పెద్ద తేడా లేదు. కులమతాలు అడ్డం కాదు స్మశానానికి. ఈ భూమి మీద మనకు ఉంటాయి. నీది ఈ కులం నీది ఈ మతం తక్కువ కులం వారు తక్కువ కాలం బతుకుతారా ఎక్కువ కులం వారు ఎక్కువ కాలం బతుకుతారా! స్మశానానికి ఇవి తెలియదు కదా. ఈ సమయంలో ఏం జరుగుతుందో ఎవరు చెప్పలేం, తెలియదు కూడా. పకృతి విపత్తులో మనం గమనిస్తున్నాం. పేదవాడు, ధనికుడు, తక్కువ, ఎక్కువ అనే తేడా లేకుండా వరదల్లో చిక్కుకొని ప్రాణాలు కోల్పోతున్నారు. చెత్తను, చెత్త వ్యాన్ చూస్తే ఆమెడ దూరంలో పారిపోయే మనం చివరికి అదే చెత్త వ్యాన్ లో ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని ప్రయాణం చేయటం ఎంత విచారకరము. ఇటువంటి పరిస్థితులు జరిగినప్పుడు చాలా మంది జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయి. దీనిని బట్టి మనం అర్థం చేసుకోవాల్సింది ఏమిటంటే ధనం,




అధికారం, బ్యాంక్ బ్యాలెన్స్, బంగారం చూసి మిడిసి పడొద్దు. ఎల్లప్పుడూ మానవత్వం చూపిస్తూ ఒకరికొకరు సాయం చేసుకుని ముందుకు సాగే వారిగా ఉంటూ ధనము, బలం, బలగం ఉన్నా మాటకారివైన, అందగాడివైనా మంచి ఆటకారువైన ధనం, బలం, బలగం వెంట రాదు కదా. ప్రతి ఒక్కరికి వద్దు అనుకున్న ఈ మూడు వస్తాయి. ఒకటి ముసలితనం, రెండు రోగాలు, మూడు మరణం. వీటి నుండి తప్పించుకోవడం ఎవరి వల్ల కాదు. కావున ఈ జీవితం విలువైనదిగా తెలుసుకొని మనం ఏ స్థాయిలో ఉన్నా, ఏ స్థితిలో ఉన్నా, నలుగురుకు ఉపయోగపడుతూ దేవుడిచ్చిన ఈ జీవితాన్ని ఉపయోగించేవారుగా ఉండాలి.

# ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

■ కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక

■ ఇబ్రహీంపల్లిలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం



**కాటారం,సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఇబ్రహీంపల్లి గ్రామంలో మంగళవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించి,ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి అవసరం ఉన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.గ్రామంలో డ్రై డే కార్యక్రమం నిర్వహించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,దోమలు కుట్టకుండా, పుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాల్లో కొబ్బరి బోండాలు,పాత టైర్లు,ప్లాస్టిక్ కవర్లు లేకుండా చూసు కోవాలని సూచించారు. మన ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్, కలరా, చికెన్ గున్యా వ్యాధులు వ్యాప్తి చెందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఏంఎల్ఏచ్ పి డాక్టర్.గీత, ఏఎన్ఎం జి.సరళ ఆశా వర్కర్లు శారద,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ గణేష్ మండలి వినాయక మహెూత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం



**కొత్తగూడెం(భద్రాచలం ) సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** భద్రాచలంలోని విద్యుత్ కార్యాలయ ఆవరణలో విద్యుత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో వినాయక మహెూత్సవం వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ను విద్యుత్ డి ఈ. కె. జీవన్ కుమార్ ఇతర అధికారులు, సిబ్బందితో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏ డి ఈ వేణు, సబ్ ఇంజనీర్ రాజారావు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బొల్లి వెంకట్ రాజు, కొలగాని రమేష్, విద్యుత్ ఉద్యోగులు భూక్య రామకృష్ణ, పదిలం శ్రీనివాస్, జి సర్వేశ్వరరావు, త్రినాధ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, సీతారాములు పాల్గొన్నారు.

## మిడ్డే మీల్స్ కార్మికులకు రూ.10వేల వేతనం హామీని అమలు చేయాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్



**కొత్తగూడెం సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** కాంగ్రెస్ తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన రూ.10వేల వేతన హామీని అమలుచేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ అనుబంధ మిడ్డే మీల్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయము ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ధర్నాలో పాల్గొన్న కార్మికులను ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికలు పూర్తయి అధికారం చేపట్టి తొమ్మిదినెలకు గడుస్తున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు మేనిఫెస్టోలో పేర్కొన్న రూ.10వేల గౌరవ వేతనం అమలుచేయడం లేదన్నారు. పాఠశాలల్లో వంటా వార్పు పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించి కార్మికులకు అన్యాయం చేసేందుకు కుట్ర చేస్తోందని, ఈ ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని, బకాయి బిల్లులు తక్షణమే విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున్, సత్తెనపల్లి విజయ లక్ష్మి, పుష్ప, మంగ, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## వాజేడు నూతన తహసిల్దార్ వీరభద్ర ప్రసాద్ బాధ్యతలు స్వీకరణ

**వాజేడు సెప్టెంబర్ 10 నవభూమి :-** అధికారుల ఉత్తర్వుల ఆదేశాల మేరకు వాజేడులో పనిచేసిన శ్రీనివాసరావు ను కలెక్టరేట్ కు బదిలీ చేశారు. కలెక్టరేట్ లో పని చేసిన తాసిల్దార్ వీరభద్ర ప్రసాద్ ను సోమవారం వాజేడు బదిలీ చేశారు.వాజేడు మండలం నూతన తాహాసిల్దార్ గా వీరభద్ర ప్రసాద్ మంగళవారం నూతన బాధితులు చేపట్టారు.

## చీకట్ల గంగరాజుకు సన్మానం

**చొప్పదండి, సెప్టెంబర్ 10 (నవభూమి):** చొప్పదండి మండల ముదిరాజ్ యువజన సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన చీకట్ల గంగరాజును కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి గంగరాజుకు శాలువా కప్పి సత్కరించారు.

## విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- ఆయుష్ వరంగల్ ప్రాంతీయ ఉపసంచాలకులు ప్రమీలాదేవి

**తిరుమలాయపాలెం నవభూమి సెప్టెంబర్ 09–** ఆయుష్ కేంద్రాలలో ఉద్యోగులు తమ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగిన చర్యలు తీసుకుంటామని ఆయుష్ వరంగల్ ప్రాంతీయ ఉపసంచాలకు ప్రమీల దేవి అన్నారు సోమవారం ఖమ్మం నగరంలో జరిగిన ఉద్యోగుల సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వరదల కారణంగా ఆయా గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి తమ విధుల పట్ల బాధ్యతయుతంగా నిర్వహించాలని అన్నారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమీక్ష సమావేశ అనంతరం ప్రమీల దేవిని ఆయుష ఉద్యోగులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ప్రకాష్ జిల్లా అధ్యక్షులు వీటి దాస్ కార్యదర్శి కే రామకృష్ణ కోశాధికారి రాజ ప్రవీణ్ జయశ్రీ సూర్య కళ జ్యోతి 4వ తరగతి ఉద్యోగుల అధ్యక్షులు గణపతి రెడ్డి క్రాంతికుమార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు









## రాష్ట్రంలో సింగరేణికే బొగ్గును తవ్వే హక్కు ఉండాలి

- లేదంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి
- సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

**కొత్తగూడెం సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల రాబోయే కాలంలో సింగరేణి కి బొగ్గు బ్లాక్లు లేకుండా ఉంటే క్రమంగా మూతపడే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని, కార్పొరేట సంస్థలకు అనుగుణంగా వేలంపాట విధానం తీసుకోవచ్చి సింగరేణికే ఆటంకాలు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్న బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ప్రజానీకం ఐక్యంగా ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ఆన్నారు. సిపిఎం కొత్తగూడెం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన సభ, సంతకాల సేకరణ కార్యక్రమాల్లో అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో క్రమంగా పెడుతూ ఒక్కొక్క ప్రభుత్వ సంస్థలు కార్పొరేట్ సంస్థలకు ముట్ట చెబుతూ ప్రజల్ని మోసం చేస్తూ ఉన్న కేంద్ర బిజెపి ప్రభుత్వంపై ప్రతి ఒక్కరు ఉద్యమించాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా, అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలను కల్పిస్తూ ఈ రాష్ట్రానికి తలమానికంగా ఉన్న సింగరేణి ప్రైవేటు వ్యక్తులకు అప్పనంగా తాకట్టుపెట్టి ప్రజల జీవితాలతో, కార్మికుల శ్రమతో ఆటలాడే కర్కశ బీజేపీ ప్రభుత్వం పై పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ప్రజలకు వ్యతిరేకంగా పరిపాలన చేస్తే తీవ్ర పరిణామాలను చవిచూడక తప్పదని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చేస్తున్నప్పటికీ కేంద్రంలో బిజెపి పై సింగరేణి బొగ్గు బావుల విషయంలో మరింత ఉద్యమాలను ఉధృతం చేసే విధంగా పోరాటం చేయాలని ఆయన గుర్తు చేశారు. సిపిఎం పార్టీ , ప్రజా సంఘాలు ఇప్పటికే బొగ్గు బ్లాక్లను ప్రైవేటుకరణకు వ్యతిరేకంగా దశల వారి ఉద్యమాలు చేస్తున్నారని తెలిపారు. రానున్న ఆరు సంవత్సరాల కాలంలో సగం బొగ్గుబావులు మూతపడుతున్నాయని, 18 వేలమంది ఉద్యోగులు కూడా కోల్పోయే అవకాశం ఉందని, ఇటువంటి పరిస్థితుల్లో ప్రైవేటు వారికి అప్పజెప్పితే ఉన్న ఉద్యోగాలు కూడా పీకేసి తమ ఇష్టానుసారంగా వ్యవహరించే తీరు రాబోతున్నదని ఆయన గుర్తు చేశారు. ఆర్థిక సమస్యలు తలెత్తి నిరుద్యోగ సమస్య పెరిగి ప్రభుత్వ పరమైన అనేక ఇబ్బందులను ప్రజలు ఎదుర్కోక తప్పదని ఆయన అన్నారు. 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన సింగరేణి ఒక్క కలం పోటుతో బొగ్గు బ్లాక్లను ప్రైవేటుపరం చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని కచ్చితంగా ఐక్య పోరాటాలు కొనసాగుతాయని ఆయన అన్నారు. సభ అనంతరం కేంద్ర ప్రభుత్వానికి బొగ్గు గని కార్మిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి గారికి సంతకాల సేకరణ చేయడం జరిగింది. తద్వారా ప్రజలు తమ నిరసనను తెలియజేయాలని బొగ్గు బ్లాక్ లకు సింగరేణి కేటాయించాలని, కోరుతూ జరుగుతున్న ఈ పోరాటంలో ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ , సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మంద నరసింహారావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, పట్టణ కమిటీ సభ్యులు డి వీరన్న, జునుమాల నగేష్, ఎమ్మెస్ ప్రకాష్, వై వెంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రామ్ చరణ్ పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులకు రైన్ కోట్ పంపిణీ చేసిన చైర్ పర్సన్ సీతాలక్ష్మి




**కొత్తగూడెం సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం మునిసిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు మునిసిపల్ చైర్ పర్సన్, కమిషనర్, కౌన్సిలర్ల సహాకారంతో రైన్ కోట్లు, నూనెలు సబ్బుల మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి ఏటా వారికి సమకూర్చవలసిన రైన్ కోట్లు, నూనె సబ్బులు క్రమం తప్పకుండా ఇప్పించడం జరుగుతుందని, పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం విషయంలో మునిసిపల్ కౌన్సిల్ ఎల్లప్పుడూ ముందే ఉంటుందని అన్నారు.

## తోటి విద్యుత్ ప్రైవేటు కార్మికునికి విద్యుత్ సిబ్బంది ఆర్థిక సాయం



**తిరమాలయపాలెం సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** తిరమాలయపాలెం మండలం లో ఎంతో కాలం గా సిబ్బంది కి చేదోడు వాదోడుగా పనిచేస్తున్న బీల్య అనే ప్రైవేటు వర్కర్ కు ఈ మధ్య కాలం లో భార్య చనిపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న సందర్భం లో చేయుతగా నిలుస్తూ, తనకు తిరుమలాయ పాలెం, ఏ ఈ రవి కుమార్ గారి ఆధ్వర్యంలో సిబ్బంది అంతా తమ శత్యానుసారాం, ఏకమై ఆ కార్మకునికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు

## ఐలమ్మ ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలి

### ఆర్వీఎస్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు

**ఖమ్మం రూరల్, నవభూమి, సెప్టెంబర్ 10:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చిట్యాల ఐలమ్మ ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని తెల్దారుపల్లి గ్రామంలో ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దొనకొండ ముత్తయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఐలమ్మ అనేక కష్టాలు అనుభవించి కమ్యూనిస్టు సంఘంలో చేరి పురుషులతో సమానంగా రజాకారులను, దేశ్ ముఖ్ లను ఎదిరించిన చరిత్ర ఐలమ్మకు ఉందన్నారు. 2000 సంవత్సరంలో బషీర్ బాగ్ లో జరిగిన విద్యుత్ పోరాటంలో అసువులు బాసిన రజక బిడ్డ సత్తెనపల్లి రామకృష్ణ ప్రాణ త్యాగం ఫలితమే ప్రభుత్వాలు రజకులకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాయని గుర్తు చేశారు. రజకులంతా ఐక్యంగా ఉండి పోరాటాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సత్తెనపల్లి శీను, నాయకులు దొనకొండ ముత్తయ్య, పెద్ద అప్పారావు, కొక్కిరేణి లెనిన్, పోతురాజు సావిత్రి, మంగతాయి, కొక్కిరేణి సైదమ్మ, సిరికొండ నాగేశ్వరరావు, నాగరాజు, సైదారావు తదితరులు పాల్గొన్నారు.



## పీసీసీ అధ్యక్షుడుని కలిసిన బెల్లం శ్రీనివాస్



**తిరుమలాయపాలెం నవభూమి సెప్టెంబర్ 10** – తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్ ని హైదరాబాద్ గాంధీభవన్ లో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ వారు మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ విజయ పథం లో నడుస్తుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు

## సిసిఓ ఆనంద్, ఎంఐఎస్ సురేష్ సేవలను కొనియాడిన డీఈవో , ఘనంగా సన్మానం - నగదు బహుమానం





**ఇల్లెందు సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు మండల విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న సిసిఓ ఆనంద్, ఎంఐఎస్ సురేష్ లు జిల్లా స్థాయిలోనే ఉత్తమ సేవలు అందిస్తున్నారంటూ వారి సేవలను జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారి కొనియాడారు. ఇరువురిని డీఈవో వెంకటేశ్వరచారి జిల్లా కేంద్రం కొత్తగూడెం లో ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి, మెమోంటో, ప్రశంసా పత్రం తో పాటు రెండు వేల రూపాయల నగదు పారితోషికాన్ని కూడా డీఈవో అందజేశారు. ఈ సందర్భంగా డీఈవో వెంకటేశ్వరచారి మాట్లాడుతూ మనం నిర్వర్తించే విధులకు న్యాయం చేసినప్పుడు కలిగే ఆత్మ సంతృప్తి ముందు ఏదైనా దిగదుడుపే అని అన్నారు. ఆనంద్, సురేష్ లు మారుమూల పాఠశాల నుండి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు విద్యాశాఖలో సమాచారాన్ని అనుసంధానం చేయడంలో విద్యా శాఖలో తమ విలువైన సేవలను ఎంతగానో ఉపయోగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ కో ఆర్డినేటర్ ఎన్ సతీష్ కుమార్, కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి ఎస్ కె సైదులు, యూ డైస్ ప్లెస్ టెక్నికల్ పర్సన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఆనంద్, సురేష్ లను ఎంఈవో కృష్ణయ్య, పలువురు ఉపాధ్యాయులు, పలు ప్రైవేటు పాఠశాలల యాజమానులు అభినందించారు.

## సీపీఎం సీనియర్ నాయకుడు కాళేశ్వరరావు మృతి

### నివాళులర్పించిన తమ్మినేని.



**ఖమ్మం రూరల్, నవభూమి, సెప్టెంబర్ 10:** మండలంలోని కాచిరాజు గూడెం గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు పొన్నం కాళేశ్వరరావు (65) సోమవారం అకాల మరణం చెందారు. కాళేశ్వరరావు మృతదేహంపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పూలమాలలు వేసి మంగళవారం నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కాళేశ్వరరావు నిబద్ధత, పని పద్ధతులు, గత స్మృతులను నెమరు వేసుకున్నారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కుమారుడు పొన్నం మురళి డివైఎఫ్ఐ ఖమ్మం రూరల్ మండల కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పొన్నం కాళేశ్వరావు తమ్ముడు పొన్నం వెంకటరమణ సీపీఎం ఖమ్మం రూరల్ మండల నాయకుడిగా, ఆంధ్రాబ్యాంక్ కర్షక సేవా సమితి డైరెక్టర్ గా, గ్రామంలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. కాళేశ్వరరావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, వై.విక్రమ్, భూక్య వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీను, షేక్ బషీరుద్దీన్, మెరుగు సత్యనారాయణ, షేక్ మీరా, సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్, నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి, పొన్నెకంటి సంగయ్య, పీ.మోహన్ రావు, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, ఆంధ్రాబ్యాంక్ కర్షక సేవ సమితి చైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి, సిపిఐ నాయకులు దండి సురేష్, అజ్మీర రామ్మూర్తి, మాస్ లైన్ నాయకులు మలీదు నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు గుడిశెట్టి వెంకన్న, డివైఎఫ్ఐ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు జక్కంపూడి కృష్ణ, నాయకులు రావులపాటి నాగరాజు, నవీన్, చాంద్ పాషా, స్థానిక సీపీఎం నాయకులు అద్దంకి తిరుమలయ్య, కారుమంచి గురవయ్య, కుక్కల సైదులు, యల్ది వెంకటరమణ, వాసు, ఏలూరు నాగేశ్వరరావు, యాకుబ్ పాషా తదితరులు ఉన్నారు.

## వరదలతో పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి–** గత 20 రోజులుగా కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో తీవ్రంగా పంట నష్టం జరిగింది ప్రధానంగా మొక్కజొన్న, పత్తి, మిరప పంటలు రైతాంగని చేతికి రాకుండానే వరద పాలయ్యాయి. అనేక చోట్ల ఇసుక మేటలు చేశాయి. ఆ భూములు పూర్తిగా పనికి రాకుండా పోయాయి. వాగుల వేగానికి కొన్ని పొలాలు నామరూపాలు లేకుండానే ఉన్నాయి. రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇలాంటి విపత్కర సమయంలో ప్రభుత్వం ముందుకు వచ్చి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉంది. ప్రతి ఎకరానికి 50,000 చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అధికారులు తక్షణమే ఉంటా నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉంది. ఒకవైపు కోలుకోని విధంగా పంట నష్టం జరిగితే, మరోవైపు జిల్లాలో నిరాశ్రయులుగా మిగిలాడు. రావిరాల సీతారాం తండా పూర్తిగా దెబ్బతిన్నాయి, చెరువులు కుంటలు పూర్తిగా తెగిపోయి ఊర్లకు ఊర్లోనే ముంచాయి. ఇలాంటి సమయాలు ఇబ్బందుల్లో ఉన్న ప్రజలను ప్రభుత్వం ముందుకు వచ్చి అన్ని రకాలుగా ఆదుకోవాలని సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతు కూలి సంఘం ( %ూఖుఎఎం%) ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్లో జె సి కి వినతిపత్రం అందజేశారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో ఆ పార్టీ నాయకులు ఎస్.కె మధార్, సనప పుమ్మయ్య, ఎండి ఫర్పుద్దీన్, డి ఉపేందర్, ఎస్ కే బాబు తదితరులుఉన్నారు.

# చెరువు శిఖం కబ్జా

- నవభూమి కథనానికి స్పందన
- అక్రమ కట్టడాలను తొలగించిన అధికారులు





**గుండాల సెప్టెంబర్ 10 నవభూమి:** గుండాల మండలంలో కొంత మంది చెరువు శిఖం కబ్జా చేస్తూ యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు. నవభూమి ఆగస్టు 26వ తేదీన చెరువు శిఖం కబ్జా శీర్షికతో కథనం ప్రచురించింది. దీనితో జిల్లా ఉన్నత అధికారులు ఆదేశాల ప్రకారం గుండాల రెవిన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు కలిసి పరిశీలించి చెరువు శిఖంలో వేసిన సిమెంట్ స్తంభాలను జేసీబీ సహాయంతో తొలగించారు. నవభూమి కథనాలను ప్రజలు మెచ్చుకొని అభినందించారు. మిగతా చెరువు శిఖం కబ్జాలు తొలగించాలని, ప్రభుత్వ భూములను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# భావి తరాలకు ప్రతీక

- వీర నారి ఐలమ్మ జీవిత చరిత్ర
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** వీరనారి చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర మన భావితరాల వారికి ప్రతీక అని, ఆత్మగౌరవంతో వీరోచితంగా పోరాడిన వనిత తెలంగాణ ముద్దు బిడ్డ అని కలెక్టరేట్ జితేష్ వి పాటిల్ కొనియాడారు. వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని మంగళవారం జిల్లా కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి కలెక్టర్ జితేష్ వి.పాటిల్,అదనపు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ పూల మాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళు లర్పించారు. ఈ కార్యాక్రమంలో విద్యాచందన డి.ఆర్.డి.ఒ, కె. చంద్రశేఖర్ జిల్లా ప్రజాపరిషత్ ముఖ్య కార్యానిర్వహణాధికారి, సంజీవ రావు మైనర్టీ సంక్షేమాధికారి, రుక్మిణి పౌరసరఫరాల శాఖ, అర్జున్ మైనింగ్, గన్యా పరిపాలనాధికారి, బి.సి. కమ్యూనిటీ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

- అడిషనల్ ఎస్పీ పరితోష్ పంకజ్



**కొత్తగూడెం సెప్టెంబర్ 10 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనోత్సవానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ పటిష్టమైన ఏర్పాట్లను చేయడం జరుగుతుందని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు గోదావరి నది కరకట్ట వద్ద జరుగుతున్న నిమజ్జనోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడ ఉన్న అధికారులకు,సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తూ ప్రమాదకరంగా మారినందున పరిసర ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గోదావరి నదీ ప్రవాహాన్ని వీక్షించేందుకు కరకట్ట మీదకు ఎవరూ రాకూడదని సూచించారు. ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారి సూచనలను పాటిస్తూ సహకరించాలని కోరారు.

# 12న జాంబియాకు మిమిక్రీ రమేష్



**కొత్తగూడెం సెప్టెంబర్ 10 నవభూమి జిల్లా బ్యూరో:** ప్రముఖ మిమిక్రీ కళాకారుడు, సీనియర్ జర్నలిస్ట్ మిమిక్రీ రమేష్ ఈనెల 12వ తేదీన జాంబియా రాజధాని లుసాకా కు వెళ్లనున్నారు.. అక్కడి డ్రిల్లింగ్ కంపెనీస్ ఆధ్వర్యంలో నిర్వహించే గణేష్ ఉత్సవ కార్యక్రమాని కి మిమిక్రీ రమేష్ కు ఆహ్వానం అందింది. 13,14 తేదీల్లో అక్కడ సాంస్కృతిక కార్యక్రమా లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలకు మిమిక్రీ రమేష్ తో పాటు నల్లగొండ గద్దర్ నరసన్న, రేలారే గంగలు కూడా వెళుతున్నారు. అక్కడి జాంబియా క్యాపిటల్ సిటీ లూసాక లో అలీమార్ పార్క్, రోడ్స్ పార్క్ లో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. 15వ తేదీన నిమజ్జనం కార్యక్రమం ఉంటుంది. తనను తోటి కళాకారులు నల్లగొండ గద్దర్ నరసన్న, గంగలను జాంబియా రాజధాని విశాఖకు ఆహ్వానించిన డ్రిల్లింగ్ కంపెనీస్ అధినేతలకు మిమిక్రీ రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా తొలిసారి జాంబియాకు వెళుతున్న మిమిక్రీ రమేష్ ను పలువురు ప్రముఖులు అభినందించారు

## తెలంగాణ ఆర్థికాభివృద్ధిలో

# వేగంగా అడుగులు

- డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రసంగం



**హైదరాబాద్, సెప్టెంబర్ 10, నవభూమి ప్రతినిధి-** పదహారవ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, డా. అరవింద్ పనగారియా జీ, కమిషన్ విశిష్ట సభ్యులు-అజయ్ నారాయణ్ ఝూ, శ్రీమతి. అన్నీ జార్జ్ మాథ్యూ, డాక్టర్ మనోజ్ పాండా డాక్టర్ సౌమ్య కాంతి ఘోష్- తెలంగాణ ప్రభుత్వం ప్రజల తరపున నేను మీకు హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నాను. డాక్టర్ పనగరియా, మీ విశిష్ట విద్యా జీవితం నీతి ఆయోగ్ మొదటి వైస్-ఛైర్మెన్‌గా మీ నాయకత్వం భారతదేశ పని విధానము రూపొందించడంలో గొప్పగా దోహదం డింది. మీ పదవీకాలం సహకార సమాఖ్య వాదాన్ని పెంపొందించింది జాతీయ విధానంలో రాష్ట్రాలకు బలమైన స్వరాన్ని అందించింది. అజయ్ నారాయణ్ ఝూ మూడు వరుస ఫైనాన్స్ కమిషన్లతో లోతైన అనుభవం ఆర్థిక పరిపాలనలో అతని అద్భుతమైన కెరీర్, అమూల్యమైన అంతర్ దృష్టి మూలం అని నేను ఖచ్చితంగా భావిస్తున్నాను. శ్రీమతి అన్నీ జార్జ్ మాథ్యూ, పబ్లిక్ ఫైనాన్స్‌లో 3 దశాబ్దాల అనుభవంతో, యూనియన్-స్టేట్ ఆర్థిక సంబంధాలపై లోతైన



అవగాహనను తెచ్చారు. డా. మనోజ్ పాండా మరియు డా. సౌమ్య కాంతి ఘోష్, ఆర్థిక పరిశోధన మరియు విధాన రూపకల్పనలో మీ సహకారం ఈ కమిషన్‌కు గొప్ప బలాన్ని చేకూర్చింది. మన రాష్ట్ర నిర్దిష్ట డిమాండ్లను సమర్పించే ముందు, నేను అన్ని రాష్ట్రాలను ప్రభావితం చేసే ఒక ముఖ్యమైన సమస్యను లేవనెత్తాలనుకుంటున్నాను, అవి కేంద్ర ప్రాయోజిత పథకాలు నిర్దిష్ట సందర్భాలలో సి ఎస్ ఎస్ కోసం ఒక సందర్భం ఉండవచ్చని మేము విశ్వసిస్తున్నప్పటికీ, రాష్ట్ర జాబితాకు చెందిన రంగాలలో పెరుగుతున్న భారీ వ్యయాలతో సి ఎస్ ఎస్ విస్తరణ మా అసలు బాధ్యతలను నిర్వర్తించడానికి మా సౌలభ్యాన్ని పరిమితం చేస్తుంది. ఇంకా, వాటి స్వభావం ప్రకారం, ఈ పథకాలు ఒకేరకమైన మార్గదర్శకాలను కలిగి ఉంటాయి. కేంద్ర పథకాలను యాక్సెస్ చేయడానికి రాష్ట్రాలపై తరచుగా కఠినమైన షరతులు విధించబడతాయి, ఇది అట్టడుగు స్థాయిలో పంపిణీ చేయడానికి రాష్ట్రాల సామర్థ్యాలను పరిమితం చేస్తుంది. రాష్ట్రాలు తమ నిర్దిష్ట అభివృద్ధి అవసరాలకు అనుగుణంగా సి ఎస్ ఎస్ కార్యక్రమా లను రూపొందించడానికి అవసరమైన స్వయంప్రతి పత్తిని అందించాలని మేము ఆర్థిక సంఘాన్ని గౌరవపూ ర్వకంగా కోరుతున్నాము. తెలంగాణ కీలక దశలో ఉంది. రాష్ట్రం ఆర్థికాభివృద్ధిలో వేగంగా అడుగులు వేస్తున్నప్పటికీ, గత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి మేము ప్రస్తుతం ?6.85 లక్షల కోట్లకు పైగా రుణ భారంతో సతమతమవుతున్నాము. ఇది ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో గణనీయమైన పెట్టుబడుల ఫలితంగా ఉంది, అయితే మా వనరులలో ఎక్కువ భాగం ఇప్పుడు రుణ సేవల వైపు మళ్లించబడుతోంది. ఈ రుణాన్ని పునర్నిర్మించడంలో లేదా మరింత అభివృద్ధి కోసం వనరులను ఖాళీ చేయడంలో సహాయపడేందుకు అదనపు సహాయాన్ని అందించడంలో ఆర్థిక సంఘం మద్దతును మేము అభ్యర్థిస్తున్నాము. అదనంగా, కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటాను 41% నుండి 50%కి పెంచాలని మేము ప్రతిపాదిస్తున్నాము. సంవత్సరాలుగా, రాష్ట్రాలతో పంచుకోని సెస్‌లు సర్‌ఛార్జ్‌లు పెరిగాయి, మొత్తం స్థూల పన్ను ఆదాయంలో రాష్ట్రాలు తక్కువ వాటాను కలిగి ఉన్నాయి. వర్టికల్ డెవల్యూషన్‌ను పెంచడం వల్ల రాష్ట్రాలు సంక్షేమ కార్యక్రమాలను బలోపేతం చేయడానికి, మౌలిక సదుపాయాల అంతరాలను పరిష్కరించడానికి స్థానిక అభివృద్ధికి



ప్రాధాన్యత ఇవ్వడానికి అవసరమైన ఆర్థిక స్థలాన్ని ఇస్తుంది. ఇది కేవలం తెలంగాణకు మాత్రమే కాకుండా అన్ని రాష్ట్రాలకు సంబంధించిన డిమాండ్, ఇది మరింత సహకార సమాఖ్య నిర్మాణాన్ని నిర్ధారిస్తుంది, ఇది మొత్తం దేశానికి ప్రయోజనం చేకూరుస్తుంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం అని కూడా నేను నొక్కి చెప్పాలనుకుంటున్నాను. చారిత్రక కారణాల వల్ల అసమాన వృద్ధి ఉంది. తలసరి ఆదాయం ఎక్కువగా ఉన్నప్పటికీ, సంపద ఆదాయ పంపిణీలో పెద్ద అంతరం ఉంది. ఇలాంటి అసమానతల కారణంగానే ఈ ప్రాంతం గతంలో రాష్ట్ర సాధన ఉద్యమాలను చవిచూసింది. రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కూడా అసమానతలను పరిష్కరించే విషయంలో పురోగతి నెమ్మదిగా ఉంది. ఈ సమస్యలను పరిష్కరించడానికి, రాష్ట్రం మౌలిక సదుపాయాలపై సంక్షేమంపై గణనీయమైన డబ్బును ఖర్చు చేయవలసి ఉంటుంది. తలసరి ఆదాయం కారణంగా తెలంగాణ వంటి రాష్ట్రానికి వికేంద్రీకరణను తగ్గించే ఫార్ములాను అవలంబిస్తే, అసమానతల తగ్గింపునకు చర్యలు



తీసుకోవడంలో అది రాష్ట్రాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుంది. ఈ దృష్ట్యా, సమాంతర విభజనను నిర్ణయించడంలో తలసరి ఆదాయాన్ని ప్రాథమిక సూచికగా ఉపయోగించడాన్ని పునఃపరిశీలించాలని మేము ఫైనాన్స్ కమిషన్‌ను గట్టిగా కోరుతున్నాము. కేవలం తలసరి ఆదాయంతో శ్రేయస్సును కొలవడం వల్ల రాష్ట్రంలో ఉన్న అసమానతలను పరిష్కరించడానికి అవసరమైన వనరులను తెలంగాణ తిరస్కరించవచ్చు. ఆదాయ దూరానికి వెయిటేజీని భారీగా తగ్గించాలని మేము ప్రతిపాదిస్తున్నాము. దాని స్థానంలో, టి ఎస్ టి పి కంట్రిబ్యూషన్‌కి కనీసం 50% వెయిటేజీని జోడించ డానికి సమాంతర విభజన సూత్రాన్ని సవరించాలని మే ము సూచిస్తున్నాము. దేశం యొక్క డిజిపికి సహకారంపై దృష్టి కేంద్రీకరించడం విలువ సృష్టికి ఉత్ప్రేరకంగా రాష్ట్రాలను నేరుగా ప్రోత్సహిస్తుంది. జి ఎస్ డి పిపై అధిక ఉత్పాదకతను మెరుగుపరచడం, పెట్టుబడులను ఆకర్షించడం ఉద్యోగాలను సృష్టించడం, అంతిమంగా జాతీయ ఆర్థిక వ్యవస్థకు దోహదపడే సంస్కరణలను అనుసరించడానికి రాష్ట్రాలను ప్రోత్సహిస్తుంది.